

# ఎల్లో సింగం
## YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 330 | పేజీలు 14 | వెల 4/- | శనివారం 15 నవంబర్ 2025
















# విశాఖ సమ్మిట్.. సూపర్ హిట్

## 400 ఎంఓయూలు, 11.9 లక్షల కోట్లు, 13.3 లక్షల ఉద్యోగాలు

- రెండు రోజులలో 400 ఎంఓయూలు కుదుర్చిన ప్రభుత్వం
- జాతీయ, అంతర్జాతీయ కంపెనీలతో కీలక ఒప్పందాలు"
- సీఎం చంద్రబాబు సమక్షంలో రూ.7.15 లక్షల కోట్లు పెట్టుబడి
- మంత్రుల సమక్షంలో 324 ఎంఓయూలు, 4.76 లక్షల కోట్లు
- విద్యుత్, ఐ అండ్ ఐ, ఫుడ్ ప్రాసెసింగ్, మున్సిపల్, ఐటీ రంగాల పెట్టుబడులు
- భాగస్వామ్య సదస్సు: పరిశ్రమల నుంచి అంచనాలకు మించిన స్పందన
- రెండు రోజుల్లో 13,32,445 ఉద్యోగాలు




*"విశాఖపట్నం వేదికగా జరిగిన భాగస్వామ్య సదస్సు రెండు రోజులపాటు పరిశ్రమల వేదికగా బిజినెస్, పెట్టుబడుల విప్లవాన్ని సృష్టించింది. రాష్ట్ర ప్రభుత్వం 400 ఎంఓయూల ద్వారా రూ.11,91,972 కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తూ 13,32,445 మందికి ఉద్యోగ అవకాశాలను హామీ ఇచ్చింది. తొలి రోజు మాత్రమే 365 ఎంఓయూలు కుదుర్చుకుని రూ.8,26,668 కోట్ల పెట్టుబడులు వస్తాయని, 12,05,175 మందికి ఉద్యోగాలు సృష్టించబడతాయని తెలిసింది. ముఖ్యమంత్రి సమక్షంలో 41 ఎంఓయూలు ద్వారా రూ.3.50 లక్షల కోట్లు పెట్టుబడులకు హామీ దక్కించగా, మంత్రుల సమక్షంలో 324 కంపెనీలతో రూ.4,76,482 కోట్లు పెట్టుబడులు, 7,88,884 ఉద్యోగాల హామీ దక్కించుకున్నాయి. విద్యుత్, ఐ అండ్ ఐ, సీఆర్డీఏ, మున్సిపల్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు-వాణిజ్యం, ఐటీ రంగాల్లో భారీ పెట్టుబడులు ఆకర్షించడం, ప్రభుత్వ విధానాలపై పరిశ్రమల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తూ, ఏపి ఆర్థిక, పారిశ్రామిక దిశలో ముమ్మందుకు సాగుతుంది."*

# ఏపీ-సింగపూర్ వ్యూహాత్మక ఒప్పందం

- అర్బన్ గవర్నెన్స్-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కి కీలక ఒప్పందం
- చంద్రబాబు-షణ్ముగం సమక్షంలో ఏపీ-సింగపూర్ చారిత్రాత్మక ఒప్పందం
- మంత్రి లోకేష్-గాన్ సో హాంగ్ పత్రాల మార్పిడి
- సింగపూర్ మోడల్‌తో ఏపీని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం: సీఎం చంద్రబాబు
- విజయవాడ-సింగపూర్ విమాన సేవలకు ఆమోదం
- సుస్థిరాభివృద్ధి-డిజిటల్ పాలనలో సంయుక్త ప్రయాతంతంతణం



# ఏపీ-ఆస్ట్రేలియా సముద్ర పరిశోధనల్లో కొత్త భాగస్వామ్యం

జేమ్స్ కుక్ వర్సిటీ ప్రతినిధులతో లోకేష్ భేటీ

తీర పరిశోధనలకు ఏపీ వర్సిటీలతో కలసి పనిచేయండి

యువతకు పర్యావరణ అండ్ హెల్త్ స్కిల్ ట్రైనింగ్ సూచన

ట్రోపికల్ వ్యాధులపై సంయుక్త రిసెర్చ్ పిలుపు

గ్రీన్ ఎనర్జీ టెక్-పాలసీలలో సహకారం

ట్రోపికల్ వాటర్ రిసెర్చ్ గ్రూప్ ప్రతిపాదన

1057 కి.మీ తీరానికి శాస్త్రీయ వినియోగం



# విశాఖ సమ్మిట్.. సూపర్ హిట్

## - 400 ఎంఓయూలు, 11.9 లక్షల కోట్లు, 13.3 లక్షల ఉద్యోగాలు

- రెండు రోజులలో 400 ఎంఓయూలు కుదుర్చిన ప్రభుత్వం
- జాతీయ, అంతర్జాతీయ కంపెనీలతో కీలక ఒప్పందాలు
- సీఎం చంద్రబాబు సమక్షంలో రూ.7.15 లక్షల కోట్లు పెట్టుబడి
- మంత్రుల సమక్షంలో 324 ఎంఓయూలు, 4.76 లక్షల కోట్లు
- విద్యుత్, ఐ అండ్ ఐ, ఫుడ్ ప్రాసెసింగ్, మున్సిపల్, ఐటీ రంగాల పెట్టుబడులు
- భాగస్వామ్య సదస్సు: పరిశ్రమల నుంచి అంచనాలకు మించిన స్పందన
- రెండు రోజుల్లో 13,32,445 ఉద్యోగాలు




**విశాఖపట్నం, నవంబర్ 14(ఎల్లో సింగం):** విశాఖ భాగస్వామ్య సదస్సు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 400 ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ మేరకు జరిగిన ఒప్పందాల ద్వారా రూ.11,91,972 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. 13,32,445 ఉద్యోగాలపై హామీ పొందింది. ఇవీ గత రెండు రోజులుగా వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఎంఓయూల విలువ. మొత్తంగా 7 రంగాల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఏపీసీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐ అండ్ ఐ, పరిశ్రమలు - వాణిజ్యం, ఐటీ, మున్సిపల్ శాఖల్లో ప్రభుత్వం వివిధ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. దీంతో విశాఖ సమ్మిట్ మొదటి రోజునే బిగ్ హిట్ అయింది. ప్రభుత్వ అంచనాలకు మించి పరిశ్రమలు స్పందించాయి. మొత్తంగా 410 ఎంఓయూల ద్వారా రూ. 10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసుకుంది. అయితే ఆ అంచనాలకు మించి పారిశ్రామిక వేత్తల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. భాగస్వామ్య సదస్సుకు ముందు రోజే భారీ ఎత్తున పెట్టుబడులు రాగా సదస్సు రెండో రోజున అంతకు మించిన స్పందన కన్పించింది. సదస్సు తొలి రోజైన శుక్రవారం నాడు 365 ఎంఓయూలు కుదుర్చుకోగా... వీటి ద్వారా రూ. 8,26,668 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. అలాగే ఈ ఎంఓయూల ద్వారా 12,05,175 మందికి ఉద్యోగాలు ఇచ్చేలా వివిధ పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. ఇదంతా ఒక్క రోజులోనే జరిగింది.

### ముఖ్యమంత్రి సమక్షంలో...

భాగస్వామ్య సదస్సు సందర్భంగా గత రెండు రోజుల్లో సీఎం సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా రూ. 7,15,490 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 5,42,761 మంది ఉద్యోగాలకు హామీ పొందింది రాష్ట్ర ప్రభుత్వం. భాగస్వామ్య సదస్సు తొలి రోజున వివిధ రంగాలకు చెందిన కంపెనీలతో ముఖ్యమంత్రి వరుస భేటీలు నిర్వహించారు. గురువారం వరుసగా 15 భేటీలు నిర్వహిస్తే.. శక్రవారం కూడా దాదాపు అదే స్థాయిలో ముఖ్యమంత్రి వరుస సమావేశాల్లో పాల్గొన్నారు. శుక్రవారం సీఎం సమక్షంలో ఎంఓయూలు చేసుకున్న సంస్థల్లో ఏఎం గ్రీన్ మెటల్స్ అండ్ మెటీరియల్స్, ఎకోరెన్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, జీఎంఆర్ ఎనర్జీ, ఎస్సార్ రెన్యువబుల్స్, వారీ గ్రూప్, సీసన్ గ్లోబల్ ట్రేడింగ్, ఎస్ఏఈఎల్, జెఎం బాక్సీ, శ్రీ సిమెంట్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్, హిందుస్థాన్ షిప్‌యార్డ్, టాటా పవర్, పతంజలి ఫుడ్, ఇండస్ కాఫీ, కెల్లాగ్ ఇండియా తదితర సంస్థలు ఉన్నాయి. ఇక విడివిడి భేటీల్లో రాష్ట్రంలో ఉన్న పెట్టుబుడులను ఆయా కంపెనీలకు చెందిన ప్రతినిధులకు ఆసాంతం వివరిస్తూ... పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. అలాగే పారిశ్రామికాభివృద్ధికి చేపడుతున్న చర్యలను వివరించారు. వీటితో పాటు.. కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి రాయితీలు వచ్చే పరిస్థితి ఉంటే.. వాటిని కూడా వచ్చేలా తాము సహకరిస్తామని సీఎం ఆయా కంపెనీల ప్రతినిధులకు వివరించారు. భాగస్వామ్య సదస్సు తొలిరోజు జరిగిన ఒప్పందాల కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధనరెడ్డి, సీఎస్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రుల సమక్షంలోనూ భారీగా ఒప్పందాలు...

ఇక వివిధ శాఖలకు చెందిన మంత్రులు కూడా భాగస్వామ్య సదస్సు తొలి రోజున భారీ ఎత్తున ఒప్పందాలు చేసుకుని భారీ పెట్టుబడులను రాబట్టారు. మంత్రులందరూ కలిసి మొత్తంగా 324 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని రూ. 4,76,482 కోట్లు పెట్టుబడులకు హామీ పొందారు. ఈ ఒప్పందాల ద్వారా 7,88,884 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. తొలి రోజు సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న మంత్రుల్లో నారా లోకేష్, టీజీ భరత్, గొట్టిపాటి రవి, బీసీ జనార్ధన్ రెడ్డి, నారాయణ ఉన్నారు. నారా లోకేష్ రూ. 1,38,752 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకోగా... మిగిలిన మంత్రులు కూడా భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకున్నారు.

### రెండు రోజుల్లో రంగాల వారీ పెట్టుబడి

### వివరాలిలా...

విద్యుత్ - రూ. 5,11,502 కోట్ల పెట్టుబడులు - 245222 మందికి ఉద్యోగాలు
ఐఅండ్ఐ - రూ. 2,05,008 కోట్ల పెట్టుబడులు - 3,05,574 మందికి ఉద్యోగాలు
సీఆర్డీఏ - రూ. 50,511 కోట్ల పెట్టుబడులు - 42,225 మందికి ఉద్యోగాలు
మున్సిపల్ - రూ. 4,944 కోట్ల పెట్టుబడులు - 12,150 మందికి ఉద్యోగాలు
ఫుడ్ ప్రాసెసింగ్ - రూ. 13,009 కోట్ల పెట్టుబడులు - 47,390 మందికి ఉద్యోగాలు
పరిశ్రమలు - వాణిజ్యం - రూ. 2,68,248 కోట్ల పెట్టుబడులు - 4,23,869 మందికి ఉద్యోగాలు
ఐటీ - రూ. 1,38,752 కోట్ల పెట్టుబడులు - 2,56,015 మందికి ఉద్యోగాలు.



# ఏఎం గ్రీన్‌తో రూ.54 వేల కోట్ల ఎంఓయూ

- ఎన్ఐసీడీసీ తో సమీకృత లాజిస్టిక్స్ ఒప్పందం
- గ్రీన్ ఎనర్జీ, సౌర, పవన, బ్యాటరీ స్టోరేజీలో - రూ.2.37 లక్షల కోట్ల పెట్టుబడులు
- 2 లక్షల పైగా కొత్త ఉద్యోగ అవకాశాలు



**విశాఖ, నవంబరు 14(ఎల్లో సింగం):** రాష్ట్రంలో గ్రీన్ అల్యూమినియం కాంప్లెక్సు సహా 2జి ఇథనాల్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఏఎం గ్రీన్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో ఆ సంస్థ ప్రతినిధులు ఈ ఒప్పందాలను చేసుకున్నారు. 30 సీఐఐ భాగస్వామ్య సదస్సు తొలిరోజు రాష్ట్రప్రభుత్వంతో ఏఎం గ్రీన్ సంస్థ వేర్వేరు ఒప్పందాలను కుదుర్చుకుంది. 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్ధ్యంతో గ్రీన్ అల్యూమినియమ్ కాంప్లెక్స్ నిర్మాణంపై ఏఎం గ్రీన్ ఏపీ ప్రభుత్వంతో ఈ ఒప్పందం చేసుకుంది. రూ.40 వేల కోట్ల పెట్టుబడితో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ వద్ద గ్రీన్ అల్యూమినియం పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. అలాగే బయోమాస్ నుంచి వివిధ రకాల హైడ్రోకార్బన్స్ ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటు కోసం ఏఎం గ్రీన్ సంస్థ ప్రభుత్వంతో మరో ఒప్పందం చేసుకుంది. రూ.10 వేల కోట్లతో సస్టైయినబుల్ ఏవియేషన్ ఫ్యుయల్ తయారీ యూనిట్‌ను ఈ సంస్థ పెట్టనుంది. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో సెకండ్ జనరేషన్ ఇథనాల్ బయో రిఫైనరీ పరిశ్రమను ఏఎం గ్రీన్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే ఈ సంస్థ రూ.50వేల కోట్ల పెట్టుబడులను పెట్టనుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సమీకృత లాజిస్టిక్స్ ఇంటర్ ఫేస్ ప్లాట్ ఫాం యూఎల్ఐపీ ఏర్పాటు చేసేందుకు ఎన్ఐసీడీసీ లాజిస్టిక్స్ డేటా సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఏపీ లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏపీలింక్ ద్వారా పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్డు, రైలు మార్గాలు, వేర్ హౌసింగ్ రంగాలను సమన్వయం చేసేందుకు వీలుగా ఈ యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్ ఫేస్ ప్లాట్ ఫాం ఉపకరించనుంది. అటు గ్రీన్ ఎనర్జీ రంగంలోనూ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు రానున్నాయి. సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా సహా పంప్డ్ హైడ్రో స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజీ ప్రాజెక్టుల్లో హిందూజా, ఎస్సార్ రెన్యూవబుల్స్, జీఎంఆర్ తదితర సంస్థలు రూ.2.37 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. తద్వారా 2 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

# ఏపీ-సింగపూర్ వ్యూహాత్మక ఒప్పందం

- అర్బన్ గవర్నెన్స్-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కి కీలక ఒప్పందం
- చంద్రబాబు-షణ్ముగం సమక్షంలో ఏపీ-సింగపూర్ చారిత్రాత్మక ఒప్పందం
- మంత్రి లోకేష్-గాన్ సో హాంగ్ పత్రాల మార్పిడి
- సింగపూర్ మోడల్‌తో ఏపీని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం: సీఎం చంద్రబాబు
- విజయవాడ-సింగపూర్ విమాన సేవలకు ఆమోదం
- సుస్థిరాభివృద్ధి-డిజిటల్ పాలనలో సంయుక్త ప్రయాణం




**విశాఖపట్నం, నవంబర్ 14(ఎల్లో సింగం):** సింగపూర్ ప్రభుత్వం, సింగపూర్ కంపెనీలు ఇన్నోవేటివ్ ఆలోచనలతో పరిశ్రమలు నడిపిస్తాయని.. ఇలాంటి ఆలోచనలతో ముందుకు వచ్చే సింగపూర్ కంపెనీలతో పనిచేసేందుకు ఏపీ ఉత్సాహంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హోం శాఖామంత్రి షణ్ముగం సమక్షంలో సింగపూర్ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్– సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పంద పత్రాలను ఇచ్చి పుచ్చుకున్నారు. అర్బన్ గవర్నెన్సు, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్సు ట్రాన్స్‌ఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రపంచానికి అభివృద్ధి మోడల్‌గా మారిన సింగపూర్ అంటే నాకు అమితమైన అభిమానం. అత్యంత బలమైన పబ్లిక్ పాలసీలు ఆ దేశంలో అద్భుతమైన అభివృద్ధికి కారణం అయ్యాయి. లీక్వాన్యూ లాంటి నేతలు సింగపూర్‌ను అద్వితీయమైన దేశంగా మలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగం అయ్యాను. ఇప్పుడు మళ్లీ అమరావతిని నిర్మించే భాగ్యం నాకు కలిగింది. కోరగానే అమరావతి బృహత్ ప్రణాళికను రూపొందించి ఇచ్చిన సింగపూర్‌కు ధన్యవాదాలు. మధ్యలో కొన్ని సమస్యలు ఏర్పడినా మళ్లీ రాజధానిని పునర్నిర్మిస్తున్నాం. రాష్ట్రాన్ని నాలెడ్జి ఎకానమీగా తీర్చిదిద్దుతున్నాం. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉంది. గత ఆరు దశాబ్దాలుగా సుస్థిరమైన ప్రభుత్వం సింగపూర్‌లో ఉంది. ఇప్పుడు భారతదేశం కూడా ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ప్రధాని మోదీ, ఎన్డీఏపై ప్రజలకు విశ్వాసం ఉంది. బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మద్దతుతో భారీ విజయాన్ని సాధించింది" అని సీఎం చంద్రబాబు అన్నారు.



### అద్భుతమైన ప్రయాణానికి నాంది: నారా లోకేష్

ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...'ఏపీ –సింగపూర్ మధ్య కుదిరిన ఎంఓయూ ఓ అద్భుతమైన ప్రయాణానికి నాంది. రెండో ఛాన్స్ ఇచ్చినందుకు సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు. పాలనలో అపారమైన అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతోంది. సింగపూర్ అభివృద్ధి వేగాన్ని ఏపీ అందుకునేలా పని చేస్తాం' అని చెప్పారు. ఇక సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రి గాన్ సో హాంగ్ మాట్లాడుతూ ఏపీ– సింగపూర్ మధ్య బంధం మరింతగా బలపడాలని కోరుంటున్నామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీగా ఏపీ మారాలని ఆకాంక్షించారు. సుస్థిరాభివృద్ధి, డిజిటల్, అర్బన్ గవర్నెన్సు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని గాన్ సో హాంగ్ వెల్లడించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విజయవాడ–సింగపూర్ మధ్య వారంలో మూడు రోజుల పాటు విమాన సర్వీసులు నడుస్తాయని ప్రకటించారు. ఇప్పటికే విశాఖ నుంచి సర్వీసులు నడుస్తున్నాయని తెలిపారు. సింగపూర్ మోడల్‌ను సీఎం చంద్రబాబు విశ్వసిస్తారని.. తాము ఆయన్ను విశ్వసిస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. సింగపూర్ హోం మంత్రి షణ్ముగం మాట్లాడుతూ హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని మార్చడానికి స్వర్ణాంధ్ర విజన్ చేపట్టడం సంతోషదాయకమన్నారు. సింగపూర్– ఏపీ మధ్య బలమైన బంధం ఉందని... ఏపీలో సింగపూర్ కంపెనీలకు పూర్తి సహకారం అందుతోందని చెప్పారు. అభివృద్ధిలో పరస్పర భాగస్వామ్యం అత్యంత కీలకమని షణ్ముగం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కుదుర్చుకుంటున్న ఒప్పందాలతో ఏపీ అభివృద్ధి ప్రయాణం వేగంగా జరగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ ద్వారా ఏపీతో తాము కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలును పర్యవేక్షిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్, సీఎస్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ-ఆస్ట్రేలియా సముద్ర పరిశోధనల్లో కొత్త భాగస్వామ్యం

- జేమ్స్ కుక్ వర్సిటీ ప్రతినిధులతో లోకేష్ భేటీ
- తీర పరిశోధనలకు ఏపీ వర్సిటీలతో కలసి పనిచేయండి
- యువతకు పర్యావరణ అండ్ హెల్త్ స్కిల్ ట్రైనింగ్ సూచన
- ట్రోపికల్ వ్యాధులపై సంయుక్త రిసెర్చ్ పిలుపు
- గ్రీన్ ఎనర్జీ టెక్-పాలసీలలో సహకారం
- ట్రోపికల్ వాటర్ రిసెర్చ్ గ్రూప్ ప్రతిపాదన
- 1057 కి.మీ తీరానికి శాస్త్రీయ వినియోగం
- సస్టైనబుల్ టూరిజం శిక్షణకు ఆహ్వానం

**విశాఖపట్నం, నవంబర్ 14(ఎల్లో సింగం):** ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ జిలాయ్ సాకి, జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం జేమ్స్ కుక్ యూనివర్సిటీ సింగపూర్ క్యాంపస్ ఆగ్నేసియా, భారతీయ విద్యార్థులకు సేవలందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ యువత కోసం పర్యావరణ, ఆరోగ్య సంరక్షణ, సస్టయినబుల్ టూరిజం రంగాల్లో స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించండి. ఆంధ్రప్రదేశ్ లో 1057 కి.మీ.ల సువిశాల సముద్రతీరం ఉంది. ఫిషింగ్, ఆక్వాకల్చర్, తీరప్రాంత పర్యావరణ వ్యవస్థ నిర్వహణపై మారిటైమ్, తీర ప్రాంత పరిశోధనలకు ఎపి వర్సిటీలతో కలసి పనిచేయండి. గ్రామీణ ఆంధ్రప్రదేశ్ లో ట్రోపికల్ వ్యాధులు, ఆరోగ్య సంరక్షణ, పాండమిక్ ప్రిపేర్డ్ నెస్ పై ఎపి వర్సిటీలతో కలసి ఉమ్మడి పరిశోధనలు చేపట్టండి. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా టెక్నాలజీ, పాలసీ రిసెర్చికి సహకారం అందించండి. వ్యవసాయ, పట్టణ నీటి అవసరాలకు జలవనరుల నిర్వహణలో నైపుణ్యం కోసం ఎపితో కలసి ట్రోఫికల్ వాటర్ రిసర్చ్ గ్రూప్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

# ఏపీ అభివృద్ధిలో భాగస్వాములవుతాం

- ❑ ఏపీ యువతలో నైపుణ్యం పెంచి ఉద్యోగాలిస్తాం
- ❑ సీఎం చంద్రబాబు విజన్ అద్భుతం... ఏపీ అభివృద్ధి కచ్చితం
- ❑ 30వ భాగస్వామ్య సదస్సులో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు

**విశాఖపట్నం, నవంబర్ 14(ఎల్లో సింగం):** విశాఖలో ప్రారంభమైన రెండు రోజుల భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న వివిధ ప్రముఖ సంస్థలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ఏపీలో జరుగుతున్న అభివృద్ధి గురించి... పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం తెచ్చిన పాలసీల గురించి మాట్లాడారు. అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ మాట్లాడుతూ... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందన్నారు. భారత దేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని కరణ్ అదానీ అభిప్రాయపడ్డారు. దీనికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఏపీలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ సంస్థ పనిచేస్తోందని వివరించారు. ఏపీ వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని స్పష్టం చేశారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏపీని మంత్రి నారా లోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ కితాబిచ్చారు. ఇక జీఎంఆర్ సంస్థ అధినేత గ్రంధి మల్లిఖార్జున రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఏపీలో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని జీఎమ్మార్ అధినేత చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకో సిస్టంను ఆంధ్రప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామని... మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ సెంటర్ కూడా భోగాపురం ఎయిర్ పోర్టులో వస్తుందని జీఎమ్మార్ సంస్థ అధినేత ప్రకటించారు.

### సీబీఎన్ ఏర్పాటు చేసిన జినోమ్ వ్యాలీ నుంచే కోవిడ్ టీకాలు

ఈ సదస్సులో పాల్గొన్న భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకువెళ్తోందని... గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని చెప్పారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతుందని అభిప్రాయపడ్డారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారని... అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సిన్ తయారు చేసి అందించిందని సుచిత్రా ఎల్లా వివరించారు. అలాగే బజాజ్ ఫిన్ సర్వ్ చైర్మన్, ఎండీ సంజీవ్ బజాజ్ ప్రసంగిస్తూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశానికి గ్రోత్ ఇంజిన్‌లా ముందుందని అన్నారు. వెయ్యి కిలోమీటర్ల తీరం కలిగిన ఏపీ... ట్రేడ్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌కు గేట్ వే గా ఉంటోందన్నారు. యువతకు అండగా ఉండేలా రాహుల్ బజాజ్ స్కిల్లింగ్ సెంటర్లు... విజయవాడ, విశాఖ, రాజమండ్రి, శ్రీసిటీ, తిరుపతిలో ఏర్పాటు చేస్తామని సంజీవ్ బజాజ్ ప్రకటించారు. భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ అమిత్ కల్యాణి ప్రసంగిస్తూ... ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని అన్నారు. ఏపీ వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వెల్లడించారు. నౌకా నిర్మాణం, పర్యాటకం లాంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని చెప్పారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఏపీలో పనిచేస్తున్నామని... రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి వివరించారు. లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీ మాట్లాడుతూ... ఏపీ ప్రజలు, ముఖ్యమంత్రి చంద్రబాబు కలలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని... రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో లులూ గ్రూప్ అత్యాధునిక మాల్స్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తోందని అలీ చెప్పారు.

# నేటి పిల్లలే.. రేపటి దేశ భవిష్యత్తు

**-చిన్నప్పటి నుంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి**

**-గ్రంథాలయ వారోత్సవాలు-బాలల దినోత్సవం సందర్భంగా పరిటాల సునీత**

**-చెన్నేకొత్తపల్లిలో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు-బాలల దినోత్సవం**

చెన్నేకొత్తపల్లి ఎల్లో సింగం

నేటి పిల్లలే.. రేపటి రోజు మన దేశానికి భవిష్యత్తుగా మారుతారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చిన్నారులతో కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయాల విశిష్టత గురించి చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. పిల్లల్ని ఆప్యాయంగా పలుకరిస్తూ.. వారి చదువుల గురించి ఆరా తీశారు. అలాగే కుటుంబ పరిస్థితుల గురించి కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, ప్రతి గ్రామంలోనూ గుడిలాగా బడి, గ్రంథాలయాలు ఉండాలన్నారు. గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని ఎలా పెంపొందించుకోవాలో చిన్నారులకు ఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు. నేటి నుంచి ఈనెల 20వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కర్నీ భాగస్వామ్యం చేయాలన్నారు. ఇప్పటికే 25లక్షల రూపాయల నిధులతో చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో గ్రంథాలయ భవనాన్ని నిర్మించామన్నారు. ఇంకా అవసరమైన



వసతులను సమకూరుస్తామని.. ప్రతి మండలంలోనూ గ్రంథాలయం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు బాల్యం అనేది ఒక వరమని.. పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో ఆటపాటలు, వారి బాల్యాన్ని సంతృప్తిగా చూడటం కూడా అంతే ముఖ్యమన్నారు. కుటుంబంలో పరిస్థితులు ఎలా ఉన్నా.. పిల్లలు బయటకు వస్తే ఎంతో ఆహ్లాదంగా గడుపుతారన్నారు. పసి వయసులో వారికి ఎలాంటి బాధలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. వారిని ఉన్నతంగా తీర్చిదిద్దితే.. దేశానికి వారు భవిష్యత్ అవుతారని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు...

# ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా

**-చెన్నేకొత్తపల్లి ప్రజా దర్బార్ లో సమస్యల వెల్లువ**

**-డ్వాక్రా మహిళల సొమ్ము కాజేసిన వ్యక్తి నుంచి డబ్బు రాబట్టాలన్న సునీత**

చెన్నేకొత్తపల్లి ఎల్లో సింగం

ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి విజ్ఞప్తికి పరిష్కారం చూపిస్తామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇందులో ఎక్కువగా భూ సమస్యలు, పింఛన్లు, ఇంటి పట్టాలు ఇవ్వాలని, కనకదాస విగ్రహ ప్రతిష్టకోసం, గీతా మందిరం కోసం స్థలం కేటాయించాలని విజ్ఞప్తులు వచ్చాయి. ప్రజల నుంచి విజ్ఞప్తులు తీసుకుంటూ.. వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. ఇందులో ముఖ్యంగా చెన్నేకొత్తపల్లి మండలం ప్రసన్నాయపేటకు చెందిన కృష్ణారెడ్డి మహిళా సంఘాలను మోసం చేసి 33లక్షలు కాజేసిన సంఘటన మీద ఫిర్యాదు అందింది. మహిళా సంఘాల సభ్యులు కన్నీరు పెట్టుకుంటూ తమ సమస్యను చెప్పుకున్నారు. మహిళలు ఎంతో కష్టపడి రుణాలు చెల్లించేందుకు డబ్బు ఇస్తే.. ఇలా బ్యాంక్ కు చెల్లించకుండా కృష్ణారెడ్డి అనే వ్యక్తి.. మోసం చేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణారెడ్డి ఎక్కడున్న వెంటనే అరెస్ట్ చేయాలని.. మహిళలకు ఇవ్వాల్సిన డబ్బును రికవరీ చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. మరోవైపు మండలంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని.. ఆన్ లైన్ లో యజమానికి తెలియకుండా ఎలా పేర్లు మారుస్తారని నిలదీశారు. అర్హత ఉన్న వ్యక్తి అర్జీని రెవెన్యూ అధికారులు పరిశీలించి న్యాయం చేయాలన్నారు. పింఛన్లు, ఇంటి పట్టాలు త్వరలోనే అందజేస్తామన్నారు. మండల కేంద్రంలో భక్త



కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనకు, గీతా మందరం నిర్మాణానికి స్థలం మంజూరు చేస్తామన్నారు. నరసింగరాయుని పల్లి గ్రామం నుంచి ఓబులంపల్లి మెయిన్ రోడ్డు వరకు రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం త్వరలోనే చేపడుతామన్నారు. బసంపల్లి వెళ్లేదారిలో మట్టి రోడ్డు నిర్మాణం అలాగే గ్రామంలో స్మశాన వాటికకు స్థలం మంజూరు చేస్తామన్నారు. ఇక్కడ వచ్చిన ప్రతి అర్జీకి నిర్దిష్ట సమయంలోనే పరిష్కారం చూపించాలన్నారు. ఒక వేళ సమస్య పరిష్కారం కాకపోతే.. అందుకు గల కారణాలు కూడా తెలియజేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు..

## మాజీ ఏవీఎస్వో సతీష్ మృతిపై సీబీఐ దర్యాప్తు నిర్వహించాలి...

**- పరకామణి చోరీ కేసులో సూత్రధారులు, పాత్రధారులపై సమగ్ర విచారణ జరపాలి**

**- ఎం.ఎస్.రాజు, టీడీపీ బోర్డు మెంబర్**

మడకశిర :ఎల్లో సింగం

తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణి చోరీ కేసుపై ఫిర్యాదు చేసిన టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీష్ అనుమానాస్పద మృతిపై సీబీఐ దర్యాప్తు నిర్వహించాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సాయంత్రం ఓ వీడియోను విడుదల చేశారు. పరకామణి చోరీకి సంబంధించిన కీలక పాత్రధారులు, సూత్రధారులు ఈ కేసు నుండి బయటపడేందుకు కీలక సాక్షిగా ఉన్న సతీష్ ను హత్యచేసి, తాడిపత్రిలోని రైల్వే ట్రాక్ పై మృతదేహాన్ని పడేసిన విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని కోరారు. పరకామణిలో హుండీ డబ్బులను చోరీ చేసిన రవికుమార్, అతని వెనుక ఉన్న భూమన కరుణాకరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి మరికొంత మంది సూత్రధారులు, పాత్రధారుల విషయాలపై ఆరా



తీయాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. పరకామణి కేసు విచారణ చివరిదశకు వచ్చిన తరుణంలో నేడు టీటీడీలో తన వాంగ్మూలం ఇచ్చేందుకు బయలుదేరిన సతీష్ తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే ట్రాక్ పై శవమై తేలడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని తెలిపారు. వైసీపీ పాలనలో జరిగిన దుర్మార్గాలకు సంబంధించిన సాక్షులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శవరాజకీయాలు వైసీపీ నేతలకు వెన్నతోపెట్టిన విద్య అని తెలిపారు.

## చెన్నేకొత్తపల్లి మండలంలో వైసీపీ కీలక

### గ్రామ నాయకులు టీడీపీలో చేరిక

**-ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో చేరికలు**

**-వైసీపీని ప్రజలే కాదు.. వారి పార్టీ నాయకులు కూడా నమ్మలేదన్న సునీత**



చెన్నేకొత్తపల్లి ఎల్లో సింగం

చెన్నేకొత్తపల్లి మండలంలో వైసీపీలో కీలకంగా ఉన్న పలువురు గ్రామ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. చెన్నేకొత్తపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎల్.నారాయణ చౌదరి, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి ఇతర ముఖ్య నాయకుల సమక్షంలో మేడాపురంకి చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే సునీత వారికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో పుట్టపర్తి పెద్దన్న, మల్లికార్జున, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేంద్ర, శ్రీదేవి తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సుముచిత స్థానం ఉంటుందన్నారు. మండలంలో జరిగే అభివృద్ధికి సహకరిస్తూ.. పార్టీ కోసం పని చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. వైసీపీని రాష్ట్రంలో ప్రజలే కాకుండా ఆ పార్టీ నాయకులు కూడా నమ్మడం లేదన్నారు. రానున్న రోజుల్లో వైసీపీ మరింత పతనావస్థకు చేరుకుంటుందన్నారు...

# మడకశిరలో కొలువుదీరిన పార్టీ కమిటీలు

## - ప్రమాణస్వీకారం చేయించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర :ఎల్లో సింగం

మడకశిర నియోజకవర్గంలో మండల, గ్రామ స్థాయి పార్టీ కమిటీలకు సంబంధించిన నాయకులు కొలువుదీరారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఏర్పడిన కమిటీల నాయకులతో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు మడకశిరలోని తమ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పలువురు ముఖ్య నాయకులతో కలిసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండాను ఎమ్మెల్యే ఎగరేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే కొత్తగా నియమించబడిన నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామస్థాయిలో పార్టీని పటిష్టవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకు నాయకులు నిరంతరం అందుబాటులో ఉండాలని, వారి అవసరాలు, సమస్యలు తెలుసుకుని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అధికారులు, ప్రజలకు మధ్య నాయకులు వారధిలా ఉండి పనిచేయాలని, ప్రజా సంక్షేమం - అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, ఐదు మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించండి...

### టీటీడీ చైర్మన్ ను కలిసిన గంగమ్మ గుడి పాలకవర్గ సభ్యులు

తిరుపతి (ఎల్లో సింగం)

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి చెల్లెలు అయిన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడును కలసి విన్నవించారు. శుక్రవారం టిటిడి పరిపాలన భవనంలోని చైర్మన్ చాంబర్ లో బి.ఆర్ నాయుడు ను గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ ను గంగమ్మ ఆలయ అర్చకులు ఆశీర్వదించి అమ్మవారి తీర్థప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు గంగమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు సానుకూలంగా స్పందించారు. గంగమ్మ ఆలయ అభివృద్ధికి టీటీడీ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో కృషి చేయాలని బి.ఆర్ నాయుడు సూచించారు. టీటీడీ చైర్మన్ ను



కలిసిన వారిలో ఈ వో జయ కుమార్, అర్చకులు రామకృష్ణ శాస్త్రి, పాలక మండలి సభ్యులు చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, రుద్ర కిషోర్, వరలక్ష్మి, శ్యామల, మధులత, విమల, గుణ, ఇనుకొండ లక్ష్మణ రావు, భాగ్య వల్లి లు ఉన్నారు.

## తెలంగాణా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలకు ఇచ్చిన ప్రజా తీర్పు

### జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్, నవీన్ యాదవ్‌ల ఘన విజయం

**-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**-జూబ్లీహిల్స్ బోరబండ డివిజన్ లో జరిగిన విజయోత్సవాల్లో పాల్గొన్న కొత్వాల.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఇచ్చిన ప్రజాతీర్పే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జూబ్లీహిల్స్ కు జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని హర్షిస్తూ



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ బోరబండలో జరిగిన కార్యక్రమాల్లో బాణా సంచా పేల్చారు, స్వీట్లు పంచిపెట్టారు. ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ జిందాబాద్, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, నవీన్ యాదవ్ ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఇది ప్రజా విజయం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజలకు వున్నా విశ్వాసం అని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, వై. వెంకటేశ్వర్లు (వై వి), పాల్వంచ సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధుసూదన్ రావు, బోరబండ కాంగ్రెస్ నాయకులు రంగా నాయక్, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### - తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట ఎల్లో సింగం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు తెలియజేసారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం నందు చమర్తి ప్రజా అర్జీ సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఓపికగా విని అయన వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. ఆయన మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించెందుకు ప్రతి వారం సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అర్జీల సమస్యలను బట్టి సంబంధిత అధికారులకు పంపించి నమస్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ అత్యధికంగా అర్జీలు వచ్చాయని, భూ ఆక్రమణలు,భూమి ఆన్లైన్ సమస్యలు, పెన్షన్లు,ఇళ్ల స్థలాలు సంబంధించి ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఈ వారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజలు గమనించి సద్వినియోగం



చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్బరాజు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

గుంటూరు, ఎల్లో సింగం

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం అమవరావతి రోడ్ లోని ఐడి హాస్పిటల్ దగ్గర అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించి, భోజనం తీసుకుంటున్న వారితో మాట్లాడి పరిసరాలను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లలో ఆహారం అందించే ప్రాంతాల్లో శుభ్రత పాటించాలని, తిన్న అనంతరం ప్లేట్ లను వెంటనే శుభ్రం చేయించాలన్నారు. త్రాగునీటి ఫ్రిజ్, ఆహారం తీసుకునే టేబుల్స్ వద్ద ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలన్నారు. ఎక్కడైనా ఫ్లోర్, ట్యాప్ లు, లైట్లు సమస్య ఉంటే సంబందిత నోడల్ అధికారి లేదా ఏఈల దృష్టికి



తీసుకురావాలన్నారు.

## టీటీడీ సతీష్ మృతి మిస్టరీ

**- నిజానిజాలపై దర్యాప్తు వేగవంతం చేయాలి**

**- గొల్ల నరసింహ యాదవ్ డిమాండ్**



తిరుపతి, :ఎల్లో సింగం

టీటీడీకి చెందిన సతీష్ కుమార్ మరణంపై అనుమానాలు వ్యక్తం అయ్యాయని, ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరులతో మాట్లాడారు. రైల్వే ట్రాక్కి సుమారు 30 అడుగుల దూరంలో దేహం కనబడడం సాధారణ ప్రమాదం లేదా ఆత్మహత్యగా చూడలేనని తెలిపారు. నరసింహ యాదవ్ పేర్కొన్నారు, గతంలో ముఖ్యమైన సాక్షులను హతమార్చడం వంటి ఉదాహరణలు జరిగినందున, ఈ ఘటనపై కూడా వివరంగా, పారదర్శకంగా విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ టీటీడీ చైర్మన్లు సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, అలాగే మాజీ ఈవో ధర్మారెడ్డిని విచారణకు పిలిస్తే నిజాలు వెలుగులోకి రావచ్చని సూచించారు. సాక్షుల భద్రతను కాపాడడం అత్యంత అవసరమని, కేంద్రం, కోర్టులు ఈ వ్యవహారంలో సమగ్రమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “విచారణ ప్రక్రియనులో సాక్షులను భయపెడుతూ, హింసించే ప్రయత్నాలు జరగకూడదు, న్యాయం, పారదర్శకత, సాక్షుల భద్రత తప్పనిసరి.” అన్నారు. అంతేకాదు, తీతీదే జట్టులోని పరకామణి దోపిడీ, నెయ్యి కల్తీ, ఇతర అక్రమాలు వంటి అంశాలను కూడా వెలికి తీసేలా విచారణ జరగాలని సూచించారు. సతీష్ కుమార్ మరణానికి సంబంధించిన అనుమానాలను దూరం చేస్తూ, అన్ని పరిస్థితులు పరిశీలించి సమగ్ర విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

## మడకశిరలో కొలువుదీరిన పార్టీ కమిటీలు

### - ప్రమాణస్వీకారం చేయించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



మడకశిర :ఎల్లో సింగం

మడకశిర నియోజకవర్గంలో మండల, గ్రామ స్థాయి పార్టీ కమిటీలకు సంబంధించిన నాయకులు కొలువుదీరారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఏర్పడిన కమిటీల నాయకులతో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు మడకశిరలోని తమ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పలువురు ముఖ్య నాయకులతో కలిసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండాను ఎమ్మెల్యే ఎగరేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే కొత్తగా నియమించబడిన నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పలువురు ముఖ్య నాయకులతో కలిసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండాను ఎమ్మెల్యే ఎగరేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే కొత్తగా నియమించబడిన నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామస్థాయిలో పార్టీని పటిష్టవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకు నాయకులు నిరంతరం అందుబాటులో ఉండాలని, వారి అవసరాలు, సమస్యలు తెలుసుకుని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అధికారులు, ప్రజలకు మధ్య నాయకులు వారధిలా ఉండి పనిచేయాలని, ప్రజా సంక్షేమం - అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, ఐదు మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించిన పులివర్తి నాని





తిరుపతి (ఎల్లో సింగం)
తిరుపతి రూరల్ మండలంలోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం. కమిటీల ,ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, తుడా ఛైర్మెన్ దివాకర్ రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్,పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి తదితరులు.తెలుగుదేశం పార్టీలో ఇటీవల కాలంలో మృతి చెందిన నాయకులు, కార్యకర్తలకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మృతి చాలా బాధాకరం నాకు అత్యంత,ఆప్తమిత్రుడు.ఆయన మృతికి సంతాపంగా రాబోవు నా జన్మదిన వేడుకలకు నేను దూరంగా ఉంటాను దయచేసి సహకరించండి.
తెలుగుదేశం పార్టీకి బలం.బలగం.కార్యకర్తలే. యువత తెలుగుదేశం పార్టీకి మూలస్తంభం లాంటిది.
చంద్రగిరి నియోజకవర్గాన్ని గత వైసిపి పాలకులు భూకబ్జాలతో, దౌర్జన్యాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పాలను కొనసాగించారు.గత వైసిపి పాలకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముడు రఘునాథ రెడ్డి చేయని అరాచకం, దౌర్జన్యం, దాష్టికాలు ప్రజలకు తెలియంది కాదు.నేను కానీ మన పార్టీ నాయకులు కానీ నియోజకవర్గ ప్రజలందరికీ ఎప్పుడు అందుబాటులో ఉంటాం.
నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఈరోజుటి వరకు నా సొంత పనులపై మన అధినాయకుడిని కానీ యువ నాయకుడిని కానీ కలవలేదు.ప్రజా సమస్యలపైనే వెళ్లాను.తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సముచిత స్థానం కల్పిస్తారు అని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.నాకు కార్యకర్త కష్టాలు తెలుసు.నేను ఆ స్థాయి నుండి ఈ స్థాయి వరకు వచ్చిన వాడనే.మన అధినాయకుడు,యువనాయకుడు ఆదేశాలకు అనుగుణంగా నడుచుకొంటూ పార్టీ సిద్ధాంతాలకు లోబడి పనిచేసిన వాడినే.2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో నా విజయానికి వెంట నడిచిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, యువత, మహిళకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరిని అన్ని విధాల అభివృద్ధి పదం వైపు తీసుకువెళతాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని చంద్రగిరి మరింత అభివృద్ధికి చేస్తాం.రానున్న స్థానిక ఎన్నికలలో కూడా కార్యకర్తలు చెప్పిన వారేనాయకులవుతారు
కార్యకర్తల మనసెరిగి నేను పని చేస్తా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి నియోజవర్గంలోని ఆరు మండలాలలో పదవులు చేపట్టిన వారి చేత తెలుగుదేశం పార్టీ ఆశయాలకు పవిత్ర లక్ష్యాలకు కట్టుబడి ఉంటూ పార్టీ సభ్యునిగా క్రమశిక్షణతో ప్రజాసేవాభావంతో నిరంతరం పాటుబడుతూ.నిస్వార్థం, అవినీతి- అక్రమాలకు పాల్పడకుండా దీక్షాదక్షతలతో, అంకితభావంతో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను ప్రతిపత్తిని పరిరక్షించేందుకు ఎల్లప్పుడు కృషి చేస్తూ పార్టీ మరియు ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, నిత్య చైతన్యంతో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు నా వంతు కర్తవ్యాన్ని, విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని మండల, బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ ల చేత ప్రమాణస్వీకారం చేయించిన ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్ ,పూతలపట్టు ఎమ్మెల్యే మురళి ,తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.మన పార్టీ కార్యకర్తలు నాయకులు మృతి చెందిన వారందరికీ రెండు నిమిషాలు మౌనం పాటించారు. గత కొద్ది నెలల క్రితం పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మృతితో నా మనసు కలత చెందింది. నాకు అత్యంత ఆప్త మిత్రుడిని కోల్పోయాను అందుకే రాబోయే జన్మదిన వేడుకలకు నేను దూరంగా ఉంటాను. ప్రతి ఒక్కరూ సహకరించండి. గత వైసిపి పాలనలో చెవిరెడ్డి చెవిరెడ్డి తమ్ముడు వారి నాయకులు చేయని అరాచకాలు దౌర్జన్యాలు దాష్టికాలు ప్రజలకు తెలియంది కాదు. వేటగాడు పక్షుల కోసం గింజలు చల్లి వలతో పట్టినట్టు.గత వైసిపి పాలకుడు నియోజకవర్గ ప్రజలకు కానుకలు, డబ్బులను ఎరగా చూపి గెలవాలనుకున్నారు కానీ నియోజకవర్గ ప్రజలు తెలివైనవారు.వైసిపి వాళ్ళు ఎన్ని ఎత్తులు వేసిన. చిత్తు చేస్తూ. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కావాలన్నా ఉద్దేశంతోనే టిడిపిని గెలిపించారు. మన పాలనలో ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు దగ్గర నుండి క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ %ɑ% బూత్ కమిటీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి ఒక్కరు విధిగా పార్టీ విధి విధానాలను పాటించాలి. కమిటీలో ప్రతి ఒక్క సభ్యుడు ప్రజలకు అందుబాటులో ఉండిపార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల కోసం వారంలో ఐదు రోజులు చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజాసమస్యలు తెలుసుకొని వీలైనంతవరకు సత్వరం పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తా. మరి కొన్ని సమస్యలు సాధ్యాసాధ్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకుఅప్పచెబుతాం,నాకు కూడా కార్యకర్త కష్టాలు తెలుసు.నేను కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు అధినాయకుడు అడుగుజాడల్లో నడుస్తూ... పార్టీ సిద్ధాంతాలకు లోబడి కష్టపడి వచ్చినవాడినేలి. కార్యకర్తనైన, నాయకుడైన, ఎవరినైనా ఒకే విధంగా గౌరవించే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకల ద్వారా పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం రేకెత్తి, బలమైన సంస్థాగత నిర్మాణానికి దోహదం చేస్తుందని అన్నారు. పార్టీలోని సీనియర్ నాయకులు కొత్త కమిటీ సభ్యులను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి నాయకుడు తన అధికారిక సోషల్ మీడియా పేజీలో వేడుకల ఫోటోలు, వీడియోలను షేర్ చేయాలని పిలుపునిచ్చారు. కొత్త కమిటీలతో తెలుగుదేశం పార్టీ గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలపడుతోందని, ఈ వేడుకలు కేవలం ఆచారపరమైనవి కాదు, అవి మన కేడర్‌లో ఐక్యత, ఉత్సాహం, నిబద్ధతకు ప్రతీక అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పసందైన విందు భోజనాలు ఎమ్మెల్యే గారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ప్రజావేదిక నిర్వహించిన

## మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ

తిరుపతి (ఎల్లో సింగం)
ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బ్యూటిషన్ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో సుగుణమ్మ నివాసం వద్ద జరిగిన ప్రజా వేదిక కార్యక్రమానికి తిరుపతి లో ప్రజలు భారీగా తరలివచ్చి వారి సమస్య లు అర్జీ రూపం లో తెలపడం జరిగినది. మొత్తం 83 అర్జీలు రాగ వాటిలో ఇంటి స్థలాల కొరకు 40 అర్జీలు, పెన్షన్ కొరకు 26 ,రేషన్ కార్డ్స్ కొరకు 6 అర్జీలు, జాబ్ కొరకు 3, డ్రైనేజీ సమస్యలు కొరకు 5, సీఎం,ఆర్,ఎఫ్, కొరకు 2 అర్జీలు మరియు యాదవ కాలనీ నందు ఒక పెద్ద చెట్టు ఊదడం వలన వర్షం పడినప్పుడు అది పడిపోవుటకు ఆస్కారం ఉంది కనుక ఆ చెట్టును తొలగించాలని లేనిచో అది పడిన 10 ఇండ్లకు చాలా ఇబ్బంది కౌలుగునని తెలిపారు. మరియు యాదవ కాలనీ నందు 35 ఇండ్లలో వర్షం నీరు అధికంగా చేరుతుందని తెలిపారు.కావున అక్కడ కాలువలు ఏర్పాటు చేయాలని మరియు మాలవాజీ హై స్కూల్ దగ్గర కమ్యూనిటి హాల్ ప్రక్కన పోలీస్ కోట్రాస్ వెనుక మున్సిపల్ కలువ ఉన్నది. అక్కడ అపపార్ట్మెంట్ కడుతూ మట్టిని కాలువలో వేయడం వలన కాలువ పూడిపోవడం జరిగినది. అక్కడే పబ్లిక్ టాప్ ఉంది నీరు పట్టుకొనుటకు చాలా ఇబ్బంది గా ఉన్నది. ఈ కార్యక్రమానికి నగర



పార్టీ ప్రెసిడెంట్ చినబాబు, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణా, మన్యం శ్రీనివాసులు, బిజీ కృష్ణ యాదవ్,కోడూరు బాలసుబ్రమణ్యం,రాష్ట్ర డైరెక్టర్ కరాటే చంద్ర,రాష్ట్ర డైరెక్టర్ మధు, జయకుమార్ , ఆర్పీ శ్రీనివాసులు,రజని కాంత్ నాయుడు ,ఆముదాల తులసి ,సింగం శెట్టి సుబ్బరామయ్య ,రామూర్తీ రాయల్,విశ్వనాథం, రాజారాం, శంకర్ యాదవ్ ,బ్యాంక్ శాంతమ్మ , రేవతి , హేమావతి ,సూర్య కుమారి మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు పార్కులు సుదీర్ఘంగా తీర్చిదిద్దాలి

## మన్నూరు సుగుణమ్మ



తిరుపతి (ఎల్లో సింగం)
శుక్రవారం గూడూరు ఎమ్మెల్యే. డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బ్యూటిషన్ కార్పొరేషన్ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మలి నివాసం కి విచ్చేసిన సంధర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలసి వారిని దుస్సాలు వాతో సత్కరించడం జరిగినది. గూడూరు నియాజకవర్గం నందు ఉన్న చెరువులను మరియు పార్క్ లను సుందరీకరణ గా తీర్చి దిద్దాలని కోరడం జరిగినది. దానికి సుగుణమ్మ సానుకూలంగా స్పందించడం జరిగినదిలి ఈ కార్యక్రమంలో వారిని స్వాగతించిన వారిలో తిరుపతి నగర పార్టీ అధ్యక్షులు చినబాబు, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ , జయకుమార్ ,సుబ్రమణ్యం,కారణం సందీప్ ,కోటేశ్వర రావు ,సంతోష్,విశ్వనాథం, రేవతి, సూర్యకుమారి మరియు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## -క్షేత్రస్థాయిలో ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నందివాడ, (ఎల్లో సింగం)
ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన నందివాడ మండలం, నందివాడ గ్రామంలోని ఆక్వా చెరువులను క్షేత్రస్థాయిలో సందర్శించి ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆన్లైన్లో ఒక్కొక్క దరఖాస్తు చేయడానికి ఎంత సమయం పడుతుందన్న అంశాన్ని అధికారులు ఆచరణాత్మకంగా చేసి చూపించారు. సంబంధిత సాంకేతిక సమస్యలు ఏమైనా తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రభుత్వం నుంచి విద్యుత్ రాయితీలు, ఇతర పథకాలు వంటి ప్రయోజనాలను పొందాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, ఎక్కువమంది సిబ్బందిని వినియోగించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# దూదేకుల సంఘం నాయకులతో కలిసినా

## గుమ్మనూరు జయరాం సోదరులు

ఎల్లో సింగం హొళగుంద నవంబర్ 14

మండల కేంద్రమైన హొళగుంద రాజా నగర్ కాలనీలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ. దూదేకుల సంఘం నాయకులను కలవడం జరిగిందని దూదేకుల మండల అధ్యక్షులు టిపి సాయిబేష్ తెలిపారు ఈ సందర్భంగా శు క్రవారం గుమ్మనూరు శ్రీనివాసులు గుమ్మనూరు నారాయణ కు. దూదేకుల సంఘం నాయకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ దూదేకుల సంఘం నాయకులకు ఎల్లప్పుడు గుమ్మానూరు సోదరులకు అండగా ఉంటారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మసీదు ముత్తావలి మెదలు.ఎం పీ హుస్సేన్ పీరా బడేసాబ్ దూదేకులం సీనియర్ నాయకుడు పీరన్న సబ్బే ని ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా హెచ్ పి ముదుక అరికెరి సర్పంచ్




నాగరాజ్. ముసనపల్లి సర్పంచ్ సోమ. మరి స్వామి. తుంబల బీడు. జయరాం. బడే సాబ్. ములుగుందం హనుమంతు. భాష. షరీఫ్. మౌలాసాబ్. సిద్ధిక్ సబ్. హుసేని. మరియు. గుమ్మనూరు అనుచరులు తదితరులు పాల్గొన్నారు

# బాలల దినోత్సవం సందర్భంగా కబడ్డీ క్రీడాకారులకు కిట్లు పంపిణీ

ఎల్లో సింగం హొళగుంద నవంబర్ 14

మండల కేంద్రమైన హొళగుంద లోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కబీర్ సాబ్ అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మిక్కిలినేని శ్రీనివాసులు మరియు పాఠశాల కమిటీ చైర్మన్ ద్వారకానాథ్ హాజరయ్యారు ఈ ఈ సందర్భంగా శుక్రవారం మిక్కిలిని శివప్రసాద్ జడ్పీహెచ్ఎస్ హొళగుంద హై స్కూల్ బాల బాలికల కబడ్డీ జట్లకు కబడ్డీ కిట్లను అందజేయడం జరిగిందను వారు తెలిపారు భవిష్యత్తులో జరిగే కబడ్డీ క్రీడలలో జడ్పీహెచ్ఎస్ హొలగుంద పాఠశాల బాల బాలికల జట్లు గెలుపొందాలని ఆకాంక్షించారు అలాగే వారి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమానికి బహుజన



టైమ్స్ ప్రింట్ మీడియా మేనేజింగ్ డైరెక్టర్ అయిన దుర్గా ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు బ

# రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి నారాలోకేష్ కు

## ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన తుమ్మది శివకుమార్

విదేశీ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ఐటీ, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకుడు తుమ్మాది శివకుమార్ స్పందించారు.దేశ%-%విదేశాల్లో పరిశ్రమల పెట్టుబడులపై పెట్టుబడిదారులతో నేరుగా సమావేశాలు నిర్వహిస్తూ, ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాలు, అవకాశాలు,పారిశ్రామిక వాతావరణాన్ని ప్రపంచ వేదికపై ప్రతిష్టాత్మకంగా ప్రదర్శిస్తున్న లోకేష్ కృషి అభినందనీయమని ఆయన



పేర్కొన్నారు.రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో ముందంజలో నిలపాలన్న సంకల్పంతో లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు భవిష్యత్తులో ఉద్యోగావకాశాలకు, యువతకు,స్థానిక అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని తుమ్మాది శివకుమార్ అన్నారు.ప్రభుత్వ పాలసీలపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరగడం,కొత్త పరిశ్రమలు రావడం,ఉపాధి అవకాశాలు విస్తరించడం ఇవన్నీ నాయకత్వానికి నిదర్శనాలని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రపంచ దేశాల్లో పెట్టుబడులను సమీకరిస్తున్న లోకేష్ ను తెలుగుదేశం కార్యకర్తల తరపున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపినట్లు శివకుమార్ వెల్లడించారు.

# మోడీకి అపజయం లేదు, ఎన్ డి ఏ కు తిరుగులేదు

## జల్లి మధుసూదన్

తిరుపతి (ఎల్లో సింగం)

ప్రధాని నరేంద్ర మోడీ పాలన దక్షతపైన ఆయన నిజాయితీ నిబత్తత పట్ల దేశ ప్రజలకు అపారమైన నమ్మకం ఉండన్నారు. అందుకే దశబ్ద కాలం గా నరేంద్ర మోడీ ప్రధాని గా దేశాభివృద్ధి, భద్రత, పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమ పట్ల గుర్తించి మరో సారి పట్టం కట్టారాన్నారు. ఇందులో భాగంగా బీహార్ ఎన్నికల్లో ఎన్డీఎఏకు తిరుగులేని విజయం అందించారన్నారు. భారత్ అంటే మోడీ, మోడీ అంటే భారత్ అనే నినాదాన్ని ప్రజలు చాటుతున్నారు.దేశ ప్రజల మనసుల్లో శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వం ఎంత పటిష్టంగా ఉందో మరోసారి రుజువు చేసిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ అన్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలదన్నే విధంగా బీహార్ ప్రజలు బిజెపికి, ఎన్డీఏకు ఇచ్చిన అఖండ జనాధికారం నాయకత్వానికి నిదర్శనమని ప్రశంసించారు.మోడీ సుపరిపాలన, దేశభక్తి, దూరదృష్టి రాజకీయ చాతుర్యం భారతదేశాన్ని



ప్రపంచంలో అగ్రస్థానాలకు చేర్చిందని, అందుకే బిజెపి ఒక పార్టీ మాత్రమే కాక దేశాన్ని ముందుకు నడిపించే సమ్మోహన శక్తిగా ప్రతి భారతీయుడి హృదయంలో నిలిచిందన్నారు.రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ అన్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలదన్నే విధంగా బీహార్ ప్రజలు బిజెపికి, ఎన్డీఏకు ఇచ్చిన అఖండ జనాధికారం నాయకత్వానికి నిదర్శనమని ప్రశంసించారు.మోడీ సుపరిపాలన, దేశభక్తి, దూరదృష్టి రాజకీయ చాతుర్యం భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానాలకు చేర్చిందని, అందుకే బిజెపి ఒక పార్టీ మాత్రమే కాక దేశాన్ని ముందుకు నడిపించే సమ్మోహన శక్తిగా ప్రతి భారతీయుడి హృదయంలో నిలిచిందన్నారుజీఎస్టీ వంటి సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజలకు దోహదం చేసి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా కోట్లాది కుటుంబాలకు అండగా నిలవడంతో దేశ వ్యాప్తంగా కాషాయం జెండా రెపరెపలాడుతోందని తెలిపారు. బీహార్ ఫలితాలు రాబోయే దక్షిణాది రాష్ట్రాల ఎన్నికలకు కూడా దిశానిర్దేశం చేస్తాయని, ఎన్డీఏ విజయం ప్రవాహం జీవనదిలా కొనసాగుతుందని మధుసూదన్ పేర్కొన్నారు.

# కార్తీక వనభోజన కార్యక్రమానికి తరలిరండి



ఎల్లో సింగం హొళగుంద నవంబర్ 14

కార్తీక వనభోజన కార్యక్రమానికి హొళగుంద మండలం నుండి పెద్ద ఎత్తున కురువ కులస్థులు పాల్గొని విజయవంతం చేయాలనీ హొళగుంద మండల కనక శ్రీ యూత్ నాయకులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు శు క్రవారం మాట్లాడుతూ ఈనెల 16 వ తారీఖున ఆదివారం ఆదోనిలోని బీరప్ప నగర్ బీరప్ప గుడి నందు నిర్వహిస్తున్న మాదశి కురువ, మాదారి కురువ, కురువ కార్తీక వనభోజనాలు మరియు కొత్తగా డీఎస్సీలో ద్వారా ఉపాధ్యాయులు అయినా కురువ ఉపాధ్యాయులు లకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు ఈ కార్యక్రమం లో సంఘం గౌరవ అధ్యక్షులు కాళికా ప్రసాద్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేసప్ప, యం.డి. హళ్లి సర్పంచ్ సుధాకర్, కనక శ్రీ నాయకులు ఎస్.కె గిరి, పెద్ద హ్యాట మల్లయ్య, గదిలింగ, ముద్దతమాగి గదిలింగ, బి జి హళ్లి రామకోటి, హెబ్బటం శీను తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు

# విద్యార్థులు వ్యక్తిగత క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి

## అన్నా అనిత



తిరుపతి (ఎల్లో సింగం)

విద్యార్థులు వ్యక్తిగత క్రమశిక్షణ పాటించడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదుగుతారని జీవకోన కార్పొరేటర్ అన్నా అనిత అన్నారు.శుక్రవారం భారతదేశ మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను అవశ్య విద్యాలయం ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులతో తిరుపతి కార్పొరేటర్ అన్నా అనిత మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత ఫలితాలు సాధించి,తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు.విద్యార్థులు సేవాభావం కలిగి,వ్యక్తిగత క్రమశిక్షణ పాటించడం ద్వారా భావిభారత పౌరులుగా ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపిలో పనిచేసే వారికే నామినేటెడ్ పదవులు

## రాష్ట్ర డైరెక్టర్లకు జెబి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం



తిరుపతి(ఎల్లో సింగం)

తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి వాటంతట అవే నామినేటెడ్ పదవులు వరిస్తాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నేత జెబి శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన తోట వాసుదేవ రాయల్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన ఎస్వీఎం శ్రీధర్ లను శుక్రవారం జేబీ శ్రీనివాస్ కార్యాలయంలో జేబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జేబి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరు అని, పార్టీలో కష్టపడి పని చేసే వారికి పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పిస్తారని చెప్పారు. రాబోయే రోజుల్లో వారిద్దరూ మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో టిడిపి నేతలు రాజేష్, రఘురాం, జగదీష్, కాలేషా జేబీ శ్రీనివాస్ యువత నాయకులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల పోషణ తల్లిదండ్రులదే బాధ్యత

**-డాక్టర్ల సలహాలు తప్పనిసరిగా పాటించాలి**

**-బిసి ఇందిరా రెడ్డి కి స్వాగతం పలికిన సూపర్డెంట్ డాక్టర్ ఉమాదేవి డాక్టర్ ఓరుగంటి లలితా యాదవ్**





బనగానపల్లె నవంబర్ 14, (ఎల్లో సింగం ప్రతినిధి )

చిన్నపిల్లల పోషణ తల్లిదండ్రులదే బాధ్యత తీసుకోవాలని ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో డాక్టర్ సలహాలు తప్పనిసరిగా పాటించాలని ఏపీ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. చిన్నపిల్లల పెంపకంలో జాగ్రత్తలు పాటించి ఇంటిలోనే ఆహార పదార్థాలు తయారు చేసుకొని పిల్లలకు ఇవ్వాలన్నారు. శుక్రవారం నాడు బాలల దినోత్సవ సందర్భంగా చంటి పిల్లల తల్లులకు గ్లాసులు తదితర సామాగ్రిని బనగానపల్లె ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మా బనగానపల్లె నా ఆరోగ్యం సృష్టికర్త బిసి ఇందిరా రెడ్డి, నంద్యాల జిల్లా హాస్పిటల్స్ సర్వీసెస్ కోఆర్డినేటర్ అధికారి డాక్టర్ ఓరుగంటి లలిత యాదవ్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షులు, వసుధ ఫౌండేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లాల చైర్మన్ టంగుటూరి శీనయ్య లు పాల్గొన్నారు. అనంతరం చంటి పిల్లల తల్లులకు గ్లాసులతో పాటు కొంత సామాగ్రిని డాక్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో బీసీ ఇందిరా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు.

-ప్రభుత్వ ఆస్పత్రి ప్రజల ఆసుపత్రి-ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఉమాదేవి:-

ప్రభుత్వ ఆసుపత్రి పేద ప్రజల ఆసుపత్రి అని 24 గంటల్లో ఏ క్షణమైనా వైద్యం అందించడానికి బనగానపల్లె ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉండడం జరుగుతుందని బనగానపల్లె ప్రాంతీయ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఉమాదేవి పేర్కొన్నారు. పచ్చదనం పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దవచ్చునున్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పచ్చదనం పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దవచ్చునున్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చిన్నారుల పెంపకంలో మరింత జాగ్రత్త తల్లిదండ్రులు తీసుకొని డాక్టర్ల సలహాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం బీసీ ఇందిరా రెడ్డి ఎంతగానో కృషి చేయడం జరిగిందన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా పేద ప్రజలకు బనగానపల్లె పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలలో వైద్యం అందుతుందన్న విషయం విధితమే..

-పుట్టిన బిడ్డకు ఒక గంటలోపే తల్లి పాలు ఇవ్వాలి-నంద్యాల జిల్లా హాస్పిటల్ సర్వీసెస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓరుగంటి లలితా యాదవ్:-

పుట్టిన బిడ్డకు గంట లోపలనే తల్లిపాలు ఇవ్వడం వల్ల ఎంతో ఉపయోగమని నంద్యాల జిల్లా అధికారి డిసిహెచ్ఎస్ డాక్టర్ ఓరుగంటి లలిత యాదవ్ పేర్కొన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప వేరే పాలు కానీ ఆహార పదార్థాలు కానీ పిల్లలకు ఇవ్వరాదన్నారు. ఆరు నెలల నుండి తొమ్మిది నెలల వరకు ఇంట్లోనే చేసిన ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలన్నారు. వ్యాక్సిన్లు డాక్టర్ సలహాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా శిశు సంక్షేమం పరిరక్షణ కోసం ఎంతగానో ఖర్చు చేస్తుందని వారు గుర్తు చేశారు. చిన్నపిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వరాదని వాటి ద్వారా మెదడులో కణాలు అభివృద్ధి చెందావని వారు చెప్పారు. భోజనం చేసే సమయంలో ఎవరు కూడా టీవీ కానీ చరవాణి కానీ చూడరాదన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.

-మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు-ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ మెంబర్ ప్రపంచార్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య:-

పేద ప్రజల ఆరోగ్యం కోసం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సొంత నిధులతో ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈమధ్య కాలంలోనే టెక్నాలజీకి అనుగుణంగా నూతన కంప్యూటర్లు అమర్చడం జరిగిందన్నారు. అలాగే ఎన్నో పరికరాలు ప్రభుత్వానికి నివేదికలు పంపి అమర్చడం జరిగిందన్నారు. నా ఆరోగ్యం నా బనగానపల్లె సృష్టికర్త బిసి ఇంద్రారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలోని పచ్చదనాన్ని పెంపొందించడం కోసం చెత్తను తన సొంత నిధులతో తెప్పించి నాటించి వాటిని పెంచే బాధ్యత కూడా తీసుకోవడం జరిగిందన్నారు. ముందుగా బీసీ ఇందిరా రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి చేరుకోగానే ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఉమాదేవి, నంద్యాల జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఓరుగంటి లలిత యాదవ్ సిబ్బంది కలిసి స్వాగతం పలుకారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శీరిష, డాక్టర్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

## 30వ CII సదస్సులో జీసీసీ స్టాల్‌ను పరిచయం చేసిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):

విశాఖపట్నంలో నిర్వహించిన 30వ CII సదస్సులో గిరిజన సహకార సంస్థ (GCC) ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గురువారం అధికారికంగా పరిచయం చేశారు. గిరిజనుల చేత తయారయ్యే ఆర్గానిక్, హ్యాండ్‌క్రాఫ్ట్, విలువాధికరణ ఉత్పత్తులను సదస్సుకు విచ్చేసిన పరిశ్రమల ప్రతినిధులకు వివరిస్తూ జీసీసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ,'గిరిజనుల ఆర్థిక సాధికారత కోసం జీసీసీ అమలు చేస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం అత్యంత ప్రశంసనీయం" అని పేర్కొన్నారు. అదే విధంగా జీసీసీను సమగ్రంగా ముందుకు తీసుకెళ్లడానికి అత్యధిక మద్దతు అందిస్తున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, గిరిజన ప్రాంతాల పురోగతికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చే ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు , గిరిజన సంక్షేమం కోసం సమర్థవంతమైన మార్గదర్శకత అందిస్తున్న గిరిజన శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి కి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గిరిజన ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రోత్సాహం గిరిజనుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తోందని ఆయన అన్నారు. సదస్సుకు హాజరైన పలువురు పరిశ్రమల ప్రతినిధులు కూడా జీసీసీ ఉత్పత్తులపై ఆసక్తి చూపి, భవిష్యత్తులో భాగస్వామ్యం కోసం ముందుకు రావడం విశేషమైంది.

## నక్కలపల్లిలో భవానీశంకరునికి పంచామృతాభిషేకం



చిట్వేల్, నవంబర్ 24: ఎల్లో సింగం ప్రతినిధి

కార్తీక మాస శుభ సందర్భంగా నక్కలపల్లి శ్రీ భవాని శంకర స్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. ప్రదోషకాలంలో జరిగిన ఈ ప్రత్యేక అభిషేకంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారికి పాలు, పెరుగు, తేనె, నేయి, చెక్కరతో పంచామృతం సమర్పించగా ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమోగింది. తరువాత స్వామివారికి సంప్రదాయ పద్ధతిలో శనక్కాయలతో విశేష అలంకరణ చేశారు. అలంకరణ దివ్యదర్శనాన్ని ఆస్వాదించేందుకు ఊరార భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ వేదపండితులు శివపూజా విధులను ఘనంగా నిర్వహించగా, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ట్రస్టు సభ్యులు కార్తీక మాసంలో ప్రతి ప్రత్యేక పూజా కార్యక్రమం మరింత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మకాలనీలో ఆకతాయి దాడులు పెరగడం ప్రజల్లో ఆందోళన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మకాలనీలో ఆకతాయిల వీరంగం రోజు రోజుకు పెరిగిపోతుండటం కాలనీ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. రాత్రి పానీపూరి వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఒక పేదరి బండి పై ఆకతాయిలు విచక్షణా రహితంగా దాడి చేసి బండిని ధ్వంసం చేశారు. రోజువారీ ఆదాయం పై ఆధారపడి జీవించే వారికి జరిగిన ఈ ఘటన బాధాకరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఇలాంటి సంఘటనలు ఒక్కటేగాక, గత కొన్ని రోజులుగా ఆకతాయి పనులు పెరిగిపోవడం ప్రజల భద్రతపై ప్రశ్నలు లేపుతోంది. రాత్రిపూట గస్తీ లేకపోవడంతో ఆకతాయిలకు మరింత ధైర్యం వస్తుందని వారు తెలిపారు. పేద కుటుంబాలు కూలి చేసి, చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్న సమయంలో ఈ రకమైన దాడులు వారి కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీస్తున్నాయని బాధితులు వాపోయారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాత్రి గస్తీ బలాన్ని పెంచాలని, ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ప్రజల భద్రతకు పోలీసుల పర్యవేక్షణ అత్యంత అవసరం అని వారు




స్పష్టం చేశారు...

## చంద్రగిరి పట్టణంలో నిర్మిస్తున్న కైలాస ధామంను పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



చంద్రగిరి (ఎల్లో సింగం)

కైలాస ధామంలో ఇమ్మిగ్రేషన్ సంబంధించి వారితో కలసి పరిశీలించిన ఎమ్మెల్యే వాస్తు ప్రకారం ఇమ్మిగ్రేషన్ పరికరాలను ఏర్పాటు పై ప్లానింగ్ సిబ్బందితో మాట్లాడిన ఎమ్మెల్యే త్వరితగతిన పనులు చేయాలని కాంట్రాక్టర్ కు తెలిపిన ఎమ్మెల్యే కైలాస ధామంకు విరాళాలు సేకరించాలని కమిటీ సభ్యులకు తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సి.హెచ్.ఎస్. ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు

## -కే.ఎస్. అగ్రహారం పాఠశాల విద్యార్థులకు మిఠాయిల పంపిణీ - త్వరలో వాటర్ ప్లాంట్ వితరణ

చిట్వేల్, నవంబర్ 14: ఎల్లో సింగం ప్రతినిధి
భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం చిట్వేల్ హెల్ప్‌లైన్ సొసైటీ (సి.హెచ్.ఎస్.) సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

**-సంగాదేవి కాలనీలో వేడుకలు**

చిట్వేలి మండలం, కే.ఎస్. అగ్రహారం సంగాదేవి కాలనీ లోని ప్రాథమిక పాఠశాల/అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సి.హెచ్.ఎస్. సభ్యులు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుమారు 40 మంది విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి, పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

**-భావి భారత పౌరులు**

సి.హెచ్.ఎస్. సంస్థ కార్యదర్శి గాడి ఇంతియాజ్ అహ్మద్ బాలల దినోత్సవం ఉద్దేశించి మాట్లాడారు. నెహ్రూ పిల్లలంటే, వారి కల్మషం లేని మనసు, ఆలోచనలంటే ఎంతో ఇష్టమని గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుగా బలంగా నమ్మేవారన్నారు. పిల్లల సంక్షేమం కోసం ఆయన చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీని కూడా ప్రారంభించారని తెలిపారు. అలాంటి గొప్ప నాయకుడి త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను సాధించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఉపదేశించారు.

**-పాఠశాల అభివృద్ధికి కృషి**

సి.హెచ్.ఎస్. జాయింట్ సెక్రెటరీ అలిశెట్టి పెంచలయ్య మాట్లాడుతూ, గతంలో సంగాదేవి కాలనీ పాఠశాల అభివృద్ధికి సొంత నిధులు, సి.హెచ్.ఎస్. సంస్థ సహకారంతో సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చు పెట్టామని తెలిపారు. త్వరలో చిన్న పిల్లలకు తాగునీటి వసతి కొరకు పాఠశాలలో వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టబో తున్నామని ప్రకటించారు.

**-పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు**



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని, చిట్వేల్‌లోని ఫుడ్ బ్యాంక్ వద్ద విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సి.హెచ్.ఎస్. సభ్యులు పండ్లు పంపిణీ చేసి వారి సేవలను అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సి.హెచ్.ఎస్. సంస్థ చేస్తున్న సేవలను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బొంతల సతీష్,పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రేణుకా దేవి, సి.హెచ్.ఎస్. సంస్థ సభ్యులు గాడి ఇంతియాజ్ అహ్మద్, అలిశెట్టి పెంచలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కే.టి స్కూల్ లో నెహ్రూ జయంతి వేడుకలు

## భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం టౌన్. భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి ఎస్ ఆర్ కె టి స్కూల్ మేదరబస్తి లో నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా జవహార్ లాల్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమౌలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి శుభాకాంక్షలు తెలియచేసినారు . నేను ఏలకుర్తి గ్రామంలో 1979లో 10వ తరగతి చదువుకున్నానని అనేక కష్టాలు అనుభవిస్తూ సైకిల్ షాపులో కూలి పనిచేయడం జరిగింది. ఎన్ని కష్టాలు పడ్డ చదువు ఉంటే ఉన్నత స్థానాలకు వెళ్ళవచ్చని ఎస్ ఆర్ కే టి స్కూల్ యాజమాన్యం క్వాలిఫై టీచర్ లతొ మంచి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు విద్యార్థుల ఎదుగుదలకు ఉపయోగపడతాయని ఎన్ని కష్ట నష్టాలు వచ్చిన చదువును విడిచిపెట్ట వద్దని ఎస్సార్ కే.టి స్కూల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా చదువు నేర్పిస్తున్నారని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యాన్ని అభినందించిన మెజిస్ట్రేట్ మెందు రాజమౌళి . మెజిస్ట్రేట్ చేతుల మీదుగా విద్యార్థులకు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు షీల్డ్ లు బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమౌళిని ఘనంగా శాలువాతో సన్మానించిన ఎస్ ఆర్ కె టి స్కూల్ యాజమాన్యం. ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ స్వర్ణ మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు విద్యా అందిస్తున్నామని మంచి క్యాంపస్ ఉన్నది. మంచి టీచర్స్ తో విద్యాబోధన చేస్తున్నాం ముందుముందు రోజులలో ఇంక ఎస్ ఆర్ కె టి స్కూల్ అభివృద్ధి చెందుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకటరామరాజు జి హెచ్ రామ్ ప్రిన్సిపాల్ టి స్వర్ణ వైస్ ప్రిన్సిపాల్ సోలోమన్ పి ఈ టి జగన్ బిసి జిల్లా అధ్యక్షులు అంకిలేడు ప్రసాద్ స్కూల్ టీచర్లు విద్యార్థి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో బాలల దినోత్సవం వేడుకలు

## ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
చుంచుపల్లి మండలం ధన్ బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ పాఠశాలలోబాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడిందిఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ జెరోమియస్ బ్రదర్ దయాబాన్ ఎస్పీఎల్ సోహల్ కరీం జీపీఎల్ భార్గవ అదితి విచ్చేశారు అనంతరం ముఖ్య అతిథుల కేజీ పిల్లల చేతుల మీదుగా పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి .బాలల దినోత్సవ సందర్భంగా ఈ నెల 13వ తారీఖున నిర్వహించిన(1ఎస్ట్ క్లాస్ టు 5త్ క్లాస్ ) క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ ఇవ్వడం జరిగింది .అనంతరం బాలల దినోత్సవం గురించి బ్రదర్ దయాబాన్ మాట్లాడారు.అంతేకాకుండా బాలల దినోత్సవం సందర్భంగా ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఓల్డ్ స్టూడెంట్స్ వారిచే బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ జెరోమియస్ బ్రదర్ దయాబాన్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

నందలూరు,నవంబర్ 14, (ఎల్లో సింగం ప్రతినిధి)
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు అరవపల్లి గ్రంథాలయ శాఖ అధికారి రవిశంకర్ రాజు తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు నెహ్రూ చిత్రపటానికి పూలమాల అర్పించి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ శాఖ రిటైర్డ్ అధికారి జి. సుబ్బరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 14 నుండి 20వ తేదీ వరకు వివిధ రకాల పోటీలునిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ,విద్యార్థులకు 20వ తేదీ ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు, పాఠకులు రవికుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# భాగ్యనగర్ కొప్పులవెలమ కార్తీక వనమహోత్సవం

**-నవంబర్ 16న చింతల్‌లో వనభోజనాలు**

**-ఏపీ, టీఎస్ వెలమలందరికీ ఆహ్వానం**



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
హైదరాబాద్ చింతల్‌లోని హెచ్.ఎం.టి. టౌన్‌షిప్ పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో ఈ నెల 16వ తేదీ ఆదివారం భాగ్యనగర్ కొప్పులవెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఆత్మీయ వనమహోత్సవానికి ఈసారి మరింత విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాల కొప్పులవెలమలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సంఘం విజ్ఞప్తి చేసింది. ప్రత్యేకంగా తెలంగాణలో స్థిరపడిన కొప్పులవెలమలు, ఏపీ నుండి కుటుంబ సభ్యులతో కలిసి భారీగా హాజరై ఈ వనభోజనాన్ని తమ సమైక్య శక్తి, బలాన్ని చాటే వేడుకగా మార్చాలని కోరారు. అలాగే, ఈ వనభోజన ఉత్సవంలో సినీ ప్రముఖుల పాల్గొనడంతో సాంస్కృతిక కార్యక్రమాలు మరింత ఆకర్షణగా నిలవనున్నాయని సంఘం నాయకులు తెలిపారు. కుటుంబ సమేతంగా వచ్చే వారికి వినోదం, ఆహారం, ఆటలు, సాంప్రదాయ కార్యక్రమాలతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. వనమహోత్సవ విజయవంతానికి సంఘ నాయకులు పోల జగన్, డి.కె. నాయుడు, బడి రామారావు, కిరణ్, జి.ఎస్. నాయుడు పిలుపునిచ్చారు....

# ప్రజా సమస్యల పరిష్కారంలో నాలుగవ స్థానం : యార్లగడ్డ




గన్నవరం, ఎల్లో సింగం

రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరం నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండాల్సిందని సాంకేతిక కారణాలతో నాలుగో స్థానానికి పరిమితం అయ్యిందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో నియోజకవర్గంలోని అధికారులు సక్రమంగా పనిచేయడం వల్లే నాల్గవ స్థానం సాధ్యమైందని ఈ సందర్భంగా అధికారులను అభినందించారు. గన్నవరం నియోజకవర్గంలో మొదటిసారి నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో 1500 అర్జీలు రాగా, తదుపరి 450 అర్జీలు, శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 145 అర్జీలు వచ్చినట్లు వివరించారు. ఈవిధంగా ప్రజల నుంచి అర్జీలు తగ్గుతుండటాన్ని బట్టి చూస్తే సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉన్నట్లు భావించాలన్నారు. నిధులతో సంబంధం లేని అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు సమర్ధవంతంగా పనిచేస్తేనే గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలన్నీ ఆన్ లైన్ చేస్తున్నామని, వీటిపై ప్రభుత్వం ఆడిట్ నిర్వహిస్తుందని ప్రతి అర్జీదారునికి ఫోన్ చేసి ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పనితీరు బాగుందని యార్లగడ్డ కితాబిచ్చారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నియమించిన కమిటీ సత్వరమే పని ప్రారంభించాలని సూచించారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో సరైన మీటింగ్ హాల్ లేకపోవటం ఇబ్బందిగా ఉందని మీటింగ్ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యం, బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు వరుసగా దయ్యాల రాజేశ్వరరావు, గూడపాటి తులసి మోహన్, కొలుసు రవీంద్ర, టిడిపి నాయకులు %ూవీజ% వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, మద్దినేని వెంకటేశ్వరరావు, కొమ్మారెడ్డి రాజేష్, గన్నవరం ఇంచార్జి సర్పంచ్ పాలడుగు నాని, తాహసిల్దార్ శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత, జాస్తి శ్రీధర్, బోడపాటి రవి, బుస్సే నాగప్రసాద్, పుట్ట సురేష్, పడమట రంగారావు, మేడేపల్లి రమ, దాసరి మహేష్ జనసేన నాయకులు రవి వర్మ, బీజేపీ నాయకులు, చందు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు వైద్యసేవల బలోపేతం కోసం కృషి

## - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



భారతదేశంలో సామాన్యులకు ఆధునిక వైద్య సేవలు బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ హౌస్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ, పార్లమెంట్ హౌస్ లో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో 'భారతదేశంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి %-% నివారణ, నిర్ధారణ, చికిత్స, నిర్వహణ' అనే అంశంపై ముఖ్య సమావేశం జరిగిందన్నారు..భారతదేశంలో పెరుగుతున్న మూత్రపిండ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ గురించి, భారతదేశంలో %జఖణ% వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, సామాన్య ప్రజలకు అందుబాటు వైద్య సేవలు, ముందస్తు జాగ్రత్తలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన మరింత బలోపేతం కావాలని ఈ సమావేశంలో తీర్మానించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.




అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి సూచనల మేరకు అర్బన్ టిడిపి కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు, టిడిపి నాయకుల నుంచి అర్జీలు స్వీకరించిన కార్పొరేషన్ డైరెక్టర్లు

# చిట్వేల్ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా బాలల దినోత్సవం

## -జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు - క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి

చిట్వేల్, నవంబర్ 14: ఎల్లో సింగం ప్రతినిధి

అన్నమయ్య జిల్లా, చిట్వేల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) లో తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

**-నివాళులు, ఉపన్యాసాలు**

ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు,పాఠశాల చైర్మన్ శివ శంకర్ రాజు, ముఖ్య అతిథి జనార్ధన రావు (జానీ), మరియు ఉపాధ్యాయ సిబ్బంది కలిసి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు మాట్లాడుతూ, బాల్యం ఎంతో మరపురానిదని, నెహ్రూకి పిల్లలంటే, గులాబీ పువ్వులంటే ఎంతో మక్కువని గుర్తు చేశారు. ఆయన పిల్లలను జాతి సంపదలుగా చెబుతుండేవారని, అందుకే ఆయన పుట్టినరోజున బాలల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కావున, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మండల విద్యాశాఖ అధికారి-1 ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ, పిల్లలందరూ బాగా చదువుకుని మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని, వారి కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. జనార్ధన రావు (జానీ)మాట్లాడుతూ, ప్రతి ఏటా చిల్డ్రన్స్ డే జరుపుకోవడం వల్ల పిల్లల సంరక్షణ, పరిశుభ్రత ఆవశ్యకత గురించి అవగాహన పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవ క్రీడా పోటీలకు అవార్డులు స్పాన్సర్ చేసినందుకు ఆయన్ను అభినందించారు.



**-క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనలు**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథులు, పాఠశాల చైర్మన్ శివ శంకర్ రాజు మరియు ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే, పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని విజయ లక్ష్మి తెలుగు కథల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అంతేగాక, 9వ తరగతి విద్యార్థినులు సుస్మిత, లిఖిత, దివ్యశ్రీ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇచ్చారు. చివరగా, వ్యాయామ ఉపాధ్యాయిని రమాదేవి గారి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర రెడ్డి, విశ్వనాథం, శ్రీదేవి, సుహాసిని, కళావతి, లిల్లీ పుష్పా రాణి, వెంకటరమణ, సుభాష్ చంద్ర బోస్, ఈశ్వర్ రాజు, నాగ లక్ష్మిమొదలైన వారు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ఏలూరు జిల్లా ఎల్లో సింగం

జంగారెడ్డిగూడెంలోని సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన చిల్డ్రన్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు .ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా విభాగాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చింతలపూడి ఎమ్మెల్యే సొంఘా రోషన్ కుమార్ క్రికెట్,వాలి బాల్,బాస్కెట్ బాల్ క్రీడలను ఆడి అందరిని అలరించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పిల్లలు దేశ భవిష్యత్తు, వారిలో సృజనాత్మకత, విద్య, నీతులు, క్రమశిక్షణ పెంపొందించే దిశగా ప్రతి తల్లిదండ్రులు మరియు విద్యాసంస్థలు పని చేయాలని సూచించారు. నేటి పిల్లలు రేపటి నాయకులు కావడంతో, వారికి బలమైన పునాది అవసరమని అన్నారు. విద్యతో పాటు క్రీడలలో, కళల్లో ప్రగతి సాధించేలా పాఠశాలలు అవకాశం కల్పిస్తున్నందుకు సిల్వర్ ఓక్స్ పాఠశాల నిర్వహణను అభినందించారు. పిల్లల ప్రతిభను వెలికితీసే ప్రతి కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా పఠనం, ఆటలు, వృత్తిపరమైన నైపుణ్యాలుమూడింటినీ పిల్లలు సమానంగా అభ్యసించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో చింతలపూడి శాసనసభ్యులు సొంఘా రోషన్ కుమార్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, జనసేన కౌన్సిలర్ తాతాజీ, స్కూల్ చైర్మన్,డైరెక్టర్,సిబ్బంది విద్యార్థులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేటి బాలలే- రేపటి భారత భవిష్యత్తు

## కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ చిన్నారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం గవర్నమెంట్ హై స్కూల్, బాబు క్యాంపు కొత్తగూడెం లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ,కొత్తగూడెం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ…"భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారికి చిన్నారులంటే ఎంతో ప్రేమ అని ఆయన ఆశయాలకు అనుగుణంగానే ఈ రోజును మనం బాలల దినోత్సవం జరుపుకుంటున్నమని తెలిపారు. రేపటి పౌరులు, దేశ భవిష్యత్తు అంతా చిన్నారుల చేతుల్లోనే ఉందని, వారికి మంచి విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. బాలలు తమ హక్కులను తెలుసుకోవాలి, అదే సమయంలో మంచి పౌరులుగా ఎదగడానికి కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు వారిని సరియైన మార్గంలో నడిపించాలని సూచించారు. ముఖ్యంగా, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా




నిర్మూలించడానికి అందరు సమిష్టి కృషి చేయాలనీ అన్నారు. అనంతరం బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, ప్రధానోపాధ్యాయురాలు నీరజ, అడ్వకేట్ మారపాక రమేష్, పారా లీగల్ వాలంటీర్ బి. రాజమణి, ఉపాధ్యాయులు దస్తగిరి, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల జీవనోపాధి అభివృద్ధితోనే అటవీ రక్షణ సాధ్యం

## జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : అటవీ భూముల సంరక్షణ అందరి బాధ్యత అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూముల పరిరక్షణను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. గిరిజనులు పోడు నరికకుండా చూడటం అత్యవసరమని, ఇందుకోసం వారికి తగిన జీవనోపాధి అవకాశాలు కల్పించడం కీలకమని చెప్పారు.జిల్లాలో గుత్తికోయ గిరిజనుల నివాస గుంపులు, వారి జనాభా, అవసరమైన సౌకర్యాలపై పూర్తి నివేదికలను సిద్ధం చేసి, ఆ నివేదికల ఆధారంగా వారికి తగిన ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ భవనాలను నిర్మించి వాటి ద్వారా గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.గిరిజనులకు చేపల పెంపకం శిక్షణ, లైవ్లీహుడ్ షెడ్ల ఏర్పాటు వంటి జీవనోపాధి కార్యక్రమాలు చేపడితే పోడు నరికే పరిస్థితులు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జీవనోపాధి కల్పించిన తర్వాత కూడా ఎవరైనా పోడు నరికితే పీడీ యాక్ట్ అమలు చేయాలని హెచ్చరించారు.ఇప్పటికే నరికిన పోడు ప్రదేశాల్లో వెంటనే వెదురు మొక్కలు నాటాలని సూచించారు. జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను పెంపొందించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్ప చెట్ల సర్వే నిర్వహించి, రాబోయే సీజన్‌లో ఒక్క ఇప్పపువ్వు కూడా వృథా కాకుండా నెట్‌లతో సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యమైన ఇప్పపువ్వుకు కిలోకు ?2000 వరకు ధర లభిస్తుందని, తుమ్మజిగురు, శంకుపుష్పం వంటి విలువైన అటవీ ఉత్పత్తులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. గుత్తికోయ యువతకు ఫర్నిచర్ తయారీ రంగంలో అవకాశాలు ఉన్నాయని, ఇందుకు అనుగుణంగా శాఖలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో విస్తారమైన అటవీ భూభాగం ఉన్నందున, అటవీ చట్టాలను అనుసరిస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తుమ్మల చెరువు, కిన్నెరసాని, ఇల్లందు, రథం గుట్ట వంటి ప్రాంతాల్లో ట్రెక్కింగ్ కార్యక్రమాలు ప్రారంభించాలని, ముక్కోటి ఎకాదశి నాటికి ఐదు ట్రెక్కింగ్ మార్గాలను గుర్తించాలని ఆదేశించారు.ఇరిగేషన్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు అటవీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అటవీశాఖ వీరికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అటవీ అనుమతులు, పెండింగ్ పనులు, అటవీ సంరక్షణ చర్యల పురోగతిపై సమీక్షించారు.జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూఅటవీ సంరక్షణ కోసం శాఖ ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టిందని, గిరిజనుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రత్యేక అభివృద్ధి ప్రాజెక్టులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోడు ప్రదేశాలను గుర్తించి అక్కడ పునర్వనీకరణ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ అటవీ భూముల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. పోడు నరికే సంఘటనలను త్వరితగతిన గుర్తించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అటవీ చట్టాల అమలులో ఇతర శాఖలతో సమన్వయం మరింత బలపడేలా పోలీస్ శాఖ చర్యలు చేపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు, పోలీస్ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న సింగరేణి జిఎం ఎం షాలెం రాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్లలో డిజిటల్ సాధికారత పెంపు కోసం నిర్వహిస్తున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఆర్. సి. ఓ. ఏ క్లబ్, రుద్రంపూర్ నందు, సింగరేణి మరియు బొగ్గు గనుల భవిష్యనిధి సంస్థలు సంయుక్తంగా జి.వి.టి.సి ఆధ్వర్యంలో సిఎంపిఎఫ్ పెన్షన్ పొందువారికి, సిపిఆర్ఎంఎస్ కార్డులు గల మాజీ ఉద్యోగులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం.కనకమ్మ, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గతంలో మాజీ సింగరేణి ఉద్యోగులు జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ కొరకు అనేక పర్యాయాలు నెట్ సెంటర్ లలో తిరుగుతూ అనేక ఇబ్బందులు గురయ్యారని వారి యొక్క అవసరార్థం, ప్రస్తుతం పెన్షనర్స్ వారి లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ ను వారి స్మార్ట్ ఫోన్లలో చేసుకొనుటకు వెసులుబాటు ను కలిగిస్తూ డిజిటలైజేషన్ యాప్ ను డెవలప్ చేసిన సీఎంపిఎఫ్ మరియు వారి సంబంధిత బృందానికి సింగరేణి మాజీ ఉద్యోగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని సీఎంపిఎఫ్ సంబంధిత వారు ఈ డిజిటలైజేషన్ యాప్ లో ఎలా జీవన్ ప్రమాన్ లైఫ్ సర్టిఫికెట్ ను అప్డేట్ చేసుకోవాలో పవర్ ప్లాంట్ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేస్తారని ప్రతి ఒక్కరు వారి సలహాలను సూచనలను తీసుకొని వారి యొక్క జీవన్ ప్రమాన్ లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ లను వారి ఫోన్ లలోనే చేసుకొని వారి ఇబ్బందులను తొలగించుకోవాలని ఈ సందర్భంగా హాజరైన మాజీ సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులకు తెలియజేశారు. మరి ముఖ్యంగా ఈ మధ్యకాలంలో సైబర్ క్రైమ్స్ ఎక్కువగా ఉన్నాయని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ యొక్క పెన్షన్ కు సంబంధించిన ఓటిపి వస్తుందని ఆ ఓటిపిని మాకు తెలిపినట్లైతే మేము అప్డేట్ చేసి మీకు జీవన్ ప్రమాణం లైఫ్ సర్టిఫికెట్ చేపిస్తామని ఎవరైనా చెప్పినట్లే అలాంటి ప్రలోభాలకు లోను కాకుండా సంబంధిత సీఎంపిఎఫ్ కార్యాలయముకు వెళ్లి సంప్రదించలని కానీ అటువంటి ఫోన్ కాల్స్ కు స్పందించి వారి యొక్క బ్యాంకు ఖాతాలలోని నగదును కోల్పోవద్దని తెలియజేశారు.అనంతరం సీఎంపిఎఫ్ సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులకు లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే విధానాన్ని ప్రదర్శించి తెలియజేశారు, అలాగే హాజరైన సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులు ఇప్పటివరకు జీవన్ ప్రమాణ్ చేసుకొని వారు ఎవరైనా ఉంటే వారికి ఈ యాప్ ద్వారా సింగరేణి మరియు సిఎంపిఎఫ్ అధికారులు, ఉద్యోగులు మాజీ ఉద్యోగుల మొబైల్ ద్వారా స్వయంగా సర్టిఫికేట్ సమర్పించడంలో సహాయం చేశారు. కొత్తగూడెం ఏరియాలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా సిఎంపిఎఫ్ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు పాల్గొని తమ లైఫ్ సర్టిఫికేట్ డిజిటలైజేషన్ లను విజయవంతంగా అప్డేట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ తో పాటు సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం. కనకమ్మ, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి ప్రతినిధి హుమాయున్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎంవి. నరసింహారావు, డిజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, మేనేజర్ జి.వి.టి.సి లక్ష్మణ్, డివై పిఎం జి. హరీష్, సీనియర్ పిఓ మజ్జి.మురళి, మరియు కొత్తగూడెం ఏరియాలోని అన్నీ గనుల / డిపార్ట్మెంటల్ సంక్షేమ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది, కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మాజీ సింగరేణి ఉద్యోగులు, సిఎంపిఎఫ్ అధికారులు మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్నా ఎం ఎల్ సీ



కుప్పం నవంబర్ 14(ఎల్లోసింగం)

కుప్పం మండలం గుడ్లనాయనపల్లి గ్రామంలో జరిగిన ఆలయ కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. వినాయక స్వామి, ప్రసన్న మారెమ్మ, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్ర అభివృద్ధికి, కుప్పం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, కుప్పం ముద్దుబిడ్డ నారా చంద్రబాబునాయుడు కుటుంబంపై స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రార్థించారు. కుప్పం ప్రాంత దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు, ఈకార్యక్రమంలో కుప్పంమండల పార్టీ అధ్యక్షులు రాజుగోపాల్ , రెస్కో చేర్మేన్ ప్రతాప్ ,కడ సభ్యులు రామచంద్ర ,తెలుగుయువత అధ్యక్షులు కనకరాజ్ ,సింగిల్ విండో డైరెక్టర్ నాగరాజ్ , జె కె సంతోష్ మహేంద్రబాబు , క్లస్టర్ ఇంఛార్జీలు శ్రీనివాసులు కో క్లస్టర్, వేడి , యూనిట్ ఇంఛార్జీలు, సుబ్రమణ్యం తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు,మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావాలి



రాజాం వంగరఎల్లో సింగం

విద్యార్థులు సరైన ప్రణాళికతో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధం కావాలి అని డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (%ఎఱవశీ%) శివ్వాల తవిటి నాయుడు గారుఅన్నారు. శుక్రవారం వంగర మండలం మద్దు వలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయను విద్యార్థులు హాజరు పట్టిక మరియు అధ్యాపకులు యొక్క రికార్డుల పరిశీలించారు. కాలేజ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఉండగా విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా కాలేజీకి హాజరుకావాలని ఆయన అన్నారు.విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించడానికి తగు సూచనలు సలహాలు విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోట రవిశంకర్ గారు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు



తుఫాను బాధితులకు తోటవారిపాలెం పంచాయితీ చంద్రమౌళి కాలనీ, భావనాఋషి పేటలలో " అసిస్ట్ " వారి ఆధ్వర్యంలో 250 కుటుంబాలకు 10kg బియ్యము 1kg కందిపప్పు ఒక లీటర్ ఆయిల్ కిరాణా సరుకుల పంపిణీ చేసిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సిబ్బంది, ఒక లీటర్ ఆయిల్ కిరాణా సరుకుల పంపిణీ చేసిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సిబ్బంది, ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం గారు తోట వారి పాలెం గ్రామ్ పార్టీ అధ్యక్షులు నాగరాజు గారు బూదాటి నాగేశ్వరరావు పూస హరిబాబు గూడూరు శివరాం ప్రసాద్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 30వ సిఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ లో విక్కుర్తి శ్రీనివాస్

విశాఖపట్నం ఎల్లో సింగం న్యూస్...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 30వ సిఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ లో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. విశాఖపట్నంలో సమ్మిట్ పార్ట్నర్ షిప్ – 2025 ని ఈనెల 14, 15వ తేదీలలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. సుమారు 70 దేశాల నుంచి 4 వేలమంది ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడిదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరిచారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమ్మిట్ లో కూటమి ప్రభుత్వానికి చెందిన మంత్రులు పాల్గొని, పెట్టుబడిదారులకు తాము కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఉన్న నమ్మకంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వివిధ దేశాల ప్రతినిధులు తరలివస్తున్నట్లు ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ తెలిపారు. పెట్టుబడులు పెట్టడానికి పెద్ద సంఖ్యలో ప్రముఖ కంపెనీల ప్రతినిధులు తరలి వస్తుండడం పట్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన ఇస్రో మాజీ చైర్మన్ ఎస్ సోమనాధన్ ను విక్కుర్తి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.



# సిఐఐ సమ్మిట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి

:ఉత్తరాంధ్రను అభివృద్ధి, పెట్టుబడులకు ఐకాన్ గా తీర్చిదిద్దుతున్న సీఎం నారా చంద్రబాబునాయుడు , యువ నాయకులు, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పని చేయడం గర్వంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెలవిజయ్ చంద్ర పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా విశాఖపట్నం వేదికగా ఈరోజు ప్రారంభమైన సీఐఐ భాగస్వామ్య సదస్సు – 2025లో సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొన్నారు. వివిధ దేశాలు, పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు తమ ఉత్పత్తులు, పెట్టుబడులకు సంబంధించిన స్టాల్ లను పరిశీలించాను. అత్యధిక పెట్టుబడులతో ఈ సదస్సు.. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఆశిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు, లోకేశ్ సారధ్యంలో ఏపీకి పెట్టుబడుల వరద పారుతోందని, వచ్చే



నాలుగేళ్లలో రాష్ట్ర స్వరూపం పూర్తిగా మారిపోతుందని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు యువతకు భారీగా ఉద్యోగులు రానున్నాయని తెలిపారు.

# పి.వి.జి. రాజు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం





విజయనగరం: ఎల్లో సింగం న్యూస్

డా. పి.వి.జి. రాజు గారి వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరం ఎంతో అర్థవంతంగా, సేవాభావంతో జరిగింది. సమాజ సేవను జీవిత లక్ష్యంగా తమదైన మార్గంలో నిలబెట్టిన డా. పి.వి.జి. రాజు గారికి ఇదొక వినమ్ర నివాళిగా అందరూ భావించారు.ఈ కార్యక్రమంలో పెనుమత్స రాజు అని అందరూ ప్రేమతో పిలిచే తెలుగుదేశం యువ నాయకుడు రాజు ఈరోజు ఆరోసారి రక్తదానం చేసినాడు .. (తన సేవా కార్యక్రమాలనూ, మనోభావాలను వ్యక్తం చేస్తూ) రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ అశోక గజపతి రాజు అడుగుజాడల్లో నడుస్తూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం మా అందరి బాధ్యత. ఒక బ్యాగ్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదు. ఇది మనిషి చేయగలిగే అతి గొప్ప సేవల్లో ఒకటి" అని తెలిపారు.కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ప్రేరేపించాయి. రాజు గారి స్మృతిలో సుమారు 150 మంది ముందుకు వచ్చి రక్తదానం చేయడంతో శిబిరం ఎంతో విజయవంతంగా ముగిసింది. ఈ సేవా కార్యక్రమం డా. పి.వి.జి. రాజు గారి సేవా తపస్సునకు ఒక నిదర్శనంగా నిలిచింది.

# వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



రాజాం వంగరఎల్లో సింగం

నేటి బాలలే రేపటి పౌరులు...అని వంగర భారతీయ స్టేట్ బ్యాంకు మేనేజర్ దేవివర ప్రసాద్ అన్నారు..బాలలదినోత్సవం సందర్భంగా వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణ లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... చిన్నారులు క్రమశిక్షణ తో చదివి ఉత్తమ పౌరులు గా ఎదగాలని అన్నారు.. అంతక ముందు జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి... ఈసందర్భంగా నిర్వహించిన వ్యాస రచన . పోటీలు ...ప్రతిభా పరిక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులుకు వంగర %వాదీ×% మేనేజర్ దేవి వరప్రసాద్ ... %ళాశీ% దనుంజయ బహుమతులు అందజేశారు.... ఇందులో పాఠశాల ప్రిన్సిపాల్ ...బెవర ఈశ్వర రావు.... కె రమేష్ కరెస్పాండెంట్ ... మెరగల. నేతాజీ వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల యజన్య సభ్యులు కనగల పారినాయుడు..ఉపాధ్యాయులు పాల్గొన్నారు





చీరాల ఎల్లో సింగం

చీరాల మండలం గవినివారిపాలెం గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభోత్సవం చేసిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ భాస్కర రావు, రీజినల్ హెడ్ డీజీఎం ఒంగోలు రవికుమార్ రీజినల్ హెడ్ రామలింగేశ్వర రావు ు శ్రీనివాసరావు రాగాల శ్రీనివాస్ చీరాల మండలం అధ్యక్షులు గంజి పురుషోత్తం గవిని వారి పాలెం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు నక్కల వెంకటేశ్వర్లు (పండు) గారు మరియు కూటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర.



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె లక్ష్మీరమ్య, అనంతబాబు దంపతులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆశీర్వదించారు. ఇటీవల వారి వివాహం జరగ్గా, శుక్రవారం భోగాపురంలో భారీ ఎత్తున రిసెప్షన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడుగారితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర నూతన దంపతులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలంటూ ఆసీస్సులందచేసారు.

# విద్యార్థి దశ నుంచే మధుమేహంపై అవగాహన అవలంబించుకోవాలి

రాజాం వంగరఎల్లో సింగం



విద్యార్థి దశ నుంచే మధుమేహంపై అవగాహన అవసరమని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత దయాన అన్నారు. శుక్రవారం వంగర మండలం సంగాం గ్రామంలో ప్రపంచ మధుమేహం దినోత్సవ సందర్భంగా వైద్య పరీక్షలు చేపట్టారు. మానవుని జీవనశైలిలో మార్పుల కారణంగా అనేక రుగ్మతలతో బాధపడుతున్నారని, ఆమె అన్నారుఅందులో మధుమేహం ఒకటి అన్నారు. దీనిపై అవగాహన పెంచుకొని ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సూర్యప్రభ, ఎం ఎల్ హెచ్ పి. ధనలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా చిల్డ్రన్స్ డే కార్యక్రమాలు



రాజాం వంగరఎల్లో సింగం

మండలంలో మగ్గురు వాణి అగ్రహారంసంగాం మద్దువలస. అరసాడ కోనంగిపాడు ఇరువాడ కొప్పర శివ్వాం నీలాయివలస. పలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మరియు అంగన్వాడి కేంద్రాల్లో చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగానెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కొనియాడారు. నెహ్రూ మన దేశానికి చేసిన సేవలు గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

## ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**-పెళ్లకూరు మండలంలో ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్**

**-ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**

సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

పెళ్లకూరు మండలం ఎంపీడీఓ కార్యాలయం లో శుక్రవారం ప్రజల సమస్యల కొరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగింది.మొత్తం 40 అర్జీలను స్వీకరించి, వెంటనే పీజీఆర్ఎస్ లో ఆన్‌లైన్‌గా నమోదు వెంటనే పీజీఆర్ఎస్ లో ఆన్‌లైన్‌గా నమోదుచేయడం జరిగింది.మండల స్థాయి మరియు జిల్లా స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నమోదు చేసి, అవసరమైనచోట తక్షణ చర్యలు తీసుకునేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రజల సమస్యలకు తక్షణమే స్పందించడం, పరిష్కార మార్గాలు చూపడం ప్రభుత్వ విధానం అని, ప్రజా దర్బార్లు ప్రజలకు అందుబాటులో ఉండడానికి అత్యుత్తమ వేదిక అని ఎమ్మెల్యే తెలియజేశారు. పై కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్త లు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా దర్బార్‌లో వినతిపత్రాలు స్వీకరించి అధికారులకు తక్షణ పరిష్కార ఆదేశాలు..

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల ఎల్లో సింగం రిపోర్టర్

మండలంలో చెవిటికల్లు గ్రామంలో శుక్రవారం ప్రజా దర్బార్ ఓ చురుకుదనం, స్పందన, సమస్యల పరిష్కార వేదికగా మారింది. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు పలువురు ప్రజలు తమ తమ వినతిపత్రాలు సమర్పించగా, సౌమ్య గారు ఒక్కొక్కటి శ్రద్ధగా పరిశీలించారు. అందిన ప్రతి సమస్యను సంబంధిత శాఖాధికారులకు తక్షణమే అప్పగించి, “ఈ వినతులన్నింటినీ వెంటనే పరిష్కరించాలి%ొ% ప్రజలు అనవసర ఆలస్యం ఎదుర్కొనకూడదు” అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.





ప్రజా దర్బార్ సందర్భంగా ఆమె గ్రామ అభివృద్ధి, శుభ్రత, ప్రజా సౌకర్యాల అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించారు.“గ్రామంలో ఎక్కడ కూడా పారిశుద్ధ్య లోపం ఉండకూడదు. చెత్త, చెదారం పేరుకుపోకుండా రెగ్యులర్‌గా శానిటేషన్ పనులు నిర్వహించాలి” అని ఆమె అధికారులను ఆదేశించారు.గ్రామ ప్రజలకు అత్యంత ప్రాధాన్యమైన త్రాగునీటి సమస్యపై కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తూనీటి సరఫరాలో ఏవైనా అంతరాయాలు ఉన్నా వెంటనే పరిష్కరించండి. ప్రతి ఇంటికి పరిశుభ్రమైన త్రాగునీరు అందేలా చూడాలి” అని తెలిపారు.అంతేకాక, రాత్రి వేళల్లో ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చెడిపోయిన దీపాలను వెంటనే మరమ్మతు చేయాలని ఆమె పేర్కొన్నారు.గ్రామ ప్రజలు తమ సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కార మార్గాలు చూపిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు చేరువవుతూ, వారి సమస్యలకు తక్షణ పరిష్కారాన్ని అందించడమే తన లక్ష్యమని సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమిన్ నేతలు, అధికారులు, గ్రామస్తులు, స్థానిక ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం వేడుకలలో నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశం లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెళ్లకూరు హై స్కూల్‌లో విద్యార్థులతో బాలల దినోత్సవ వాణ్ణి గురించి వివరించారు. బాలబాలికలు అందరూ బాగా చదువుకొని అబివృద్ధి కావాలని తెలియజేశారు దేశనాయకుల లాగా చరిత్రలో నిలిచి పోయే లాగా ఉండాలని తెలిపారు,వారికి పుస్తకాలు మరియు అధ్యయన సామగ్రిని పంపిణీ చేశారు కార్యక్రమంలో పాటశాల సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# బాలలే దేశ సంపద.. ఘనంగా బాలల దినోత్సవం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బాలలే దేశ సంపదని నాయుడువలస సర్పంచ్ నిడగంటి లక్ష్మీ అన్నారు.నాయు డు వలస పాఠశాలలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని హెచ్ ఎం వేణు ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అధితిగా పాల్గొన్న సర్పంచ్ లక్ష్మీ, కారుణ్య చైర్మన్ జె సి రాజు , ఉపాధ్యాయు లు నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంగ్లీష్ భా ష పాఠశాల సహాయకులు, కారుణ్య, రోటరీ సంస్థల చైర్మన్ జె సి రాజు ఆర్థిక సహకారం తో పాఠశాలలో చదువుతున్న 50 మంది వి ద్యార్థులకు 20 వేల రూపాయలు విలువ గ ల స్కూల్ బ్యాగులను సర్పంచ్ లక్ష్మీ, జె సి రాజు ,ఉపాధ్యాయుల చేతుల మీదుగా పం పిణీ చేశారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన బాల్యం దేశానికి అమూల్యమైనవారన్నారు. దేశ మొట్టమొదటి ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు ,పంచశీల కర్త ,పడిట్ జవహర్ లాల్ నెహ్రూ కు పిల్లలంటే ఇష్టమని,పిల్లలు నెహ్రూని చ చా అని పిలిచేవారని అన్నా రు. మొదటి ప్రధానిగా నెహ్రూ దేశానికి అం దించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. విద్యార్థులు బెలూన్లతో,నృత్యాలతో సందడి చేశారు.ఈ సమావేశంలో పెద్దలు నిడగంటి సత్యం, పంచాయితీ





కార్యదర్శి రామరాజు, ఉపాధ్యాయులు రాజమ్మ , జగదీశ్వరి, ఎన్ వి

# జర్నలిస్టులకు వైద్య సేవలు అందించడంలో ఐఎంఏ గుంటూరు శాఖ ఆదర్శంగా నిలవాలి

## సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు వినతి

గుంటూరు ఎల్లో సింగం



స్వాతంత్రానికి ముందు 1928లో స్థాపితమైన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ ఏపీ శాఖకు అనుబంధంగా 150 కి పైగా ఆసుపత్రులు, 1600 మందికి పైగా వైద్యులతో నిరంతరాయంగా ప్రజలకు వైద్య, ఆరోగ్య చైతన్యం అందించడంలో గుంటూరు శాఖ ముందుందని సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు కొనియాడారు. నిరంతరం ప్రజల సమస్యలు, హక్కుల కోసం నిలిచే జర్నలిస్టులకు వైద్య సేవలు అందించడంలో కూడా ఆదర్శంగా నిలవాలని నిమ్మరాజు కోరారు. ఇటీవల ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ సేవా కుమార్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. 1987లో వైద్య కళాశాలలో చేరినప్పటి నుంచి డాక్టర్ సేవా కుమార్ తో తనకు గల సాన్నిహిత్యాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. పత్రికల్లో వ్యాసాలు తదితర పద్ధతుల్లో ప్రజారోగ్యంపై అవిరళ కృషి చేస్తున్న సేవా కుమార్ 1996లో సామాన్య ప్రజల కోసం సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ (ఎస్ హెచ్ ఓ) ను స్థాపించి తద్వారా విశేష సేవలంది స్తున్నారని అన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు కన్సల్టేషన్ ఫీజు తో ప్రమేయం లేకుండా తక్కువ చార్జీలతో కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉండటాన్ని ప్రస్తావిస్తూ నిమ్మరాజు అభినందించారు. అవసరమైతే మరిన్ని రాయితీలు ఇవ్వడానికి కూడా సిద్ధమేనన్న సేవా కుమార్ సేవాభావాన్ని ఆయన ప్రశంసించారు. ఐఎంఏ అధ్యక్షుని హోదాలో నగరంలోని ఇతర ఆసుపత్రుల్లో కూడా ఉచిత కన్సల్టేషన్, రాయితీతో కూడిన వైద్య పరీక్షలు జర్నలిస్టులకు అందించేలా కృషి చేయాలని నిమ్మరాజు కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సేవా కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రుల నిర్వహణ రానురాను భారంగా మారుతోందని, రకరకాల పన్నులు ప్రత్యేకించి కమర్షియల్ విద్యుత్ చార్జీలు, ఆస్తిపన్ను, ఎక్విప్మెంట్ పై భారీ పన్నులు, సిబ్బంది జీతభత్యాలు తడిసి మోపెడౌతున్నాయని, అయినప్పటికీ జర్నలిస్టులకు మరింత వైద్య సేవలు అందించేందుకు తప్పనిసరిగా కృషి చేస్తానని అన్నారు.డాక్టర్ సేవా కుమార్ ను అభినందిస్తున్న నిమ్మరాజు

# ఇల్లు అనేది ప్రతి పేద మనిషి కల-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## చెవిటికల్లు గ్రామంలో గృహప్రవేశం మహోత్సవంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్





కంచికచర్ల ఎల్లో సింగం రిపోర్టర్

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా పేదవారి కలలను సాకారం చేస్తూ నిర్వహిస్తున్న మూడు లక్షల గృహప్రవేశాల కార్యక్రమం ఒక మహోత్సవోత్సాహాన్ని సృష్టిస్తోంది. ఈ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో మరింత ఉత్సాహంగా జరిగింది.గ్రామానికి చెందిన షేక్ జాన్ సైదా వారి నూతన గృహప్రవేశం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పేదవారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటున్న సంకల్పవంతమైన చర్యలను వివరించారు.సౌమ్య మాట్లాడుతూ "ఇల్లు అనేది ప్రతి పేద మనిషి కల. ఆ కలను నిజం చేయడం మా ప్రభుత్వ ధర్మం. మూడు లక్షల గృహప్రవేశాలు కేవలం గణాంకాలు కాదు%ౌ% వేలాది కుటుంబాల ఆనందకన్నీరే అవి. తమ సొంత నిలయం కోసం ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ఈ గృహాలు కొత్త ఆశలు, కొత్త జీవితం, కొత్త భవిష్యత్తుకు నాంది అవుతున్నాయి" అని పేర్కొన్నారు.ఈ గృహ నిర్మాణాల్లో నాణ్యత, వేగం, పారదర్శకతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆమె వివరించారు. ప్రజలకు చేరువయ్యే విధంగా అన్ని సంక్షేమ పథకాల్ని సులభతరం చేస్తున్నామని, భవిష్యత్తులో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల వరకు తీసుకురాబోతున్నామని హామీ ఇచ్చారు. గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజలు,బంధుమిత్రులు,కూటమి నాయకులు సైదా కుటుంబాన్ని ఆశీర్వదించి, ప్రభుత్వంపై తమ కృతజ్ఞతలు తెలిపారు.ఇలా చెవిటికల్లు గ్రామంలో మరో పేద కుటుంబం సొంతిల్లు అనే సంతోషాన్ని అందుకుంటూ గృహప్రవేశం చేసుకోవడం గ్రామంలో ఆనంద వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమి నేతలు,పి ఏ సి ఎస్. ప్రెసిడెంట్లు,స్థానిక నాయకులు,స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కరించేందుకే ఈ ప్రత్యేక పి జి ఆర్ ఎస్ అన్న ఎమ్మెల్యే కోళ్ల

**-ఫిర్యాదుదారులతో కిక్కిరిసిన తాసిల్దార్ కార్యాలయ ఆవరణం**

**-సాధ్యమయ్యే అంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామన్న ఎమ్మెల్యే కోళ్ల**



శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం ఉదయం మండల తాసిల్దార్ అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి ఫిర్యాదు దారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వేగంగా ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తాం అని తక్షణమే ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు తీసుకుని, పరిష్కారం జరిగే వరకు పర్యవేక్షించవలసినదిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు అలానే అధికారులకు ఇచ్చిన దరఖాస్తులపై ప్రతి ఒక్క ఫిర్యాదుదారుడు నేరుగా 1100 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి డయల్ చేయడం ద్వారా ప్రతి ఫిర్యాదు యొక్క స్థాయిని తెలుసుకునే సౌకర్యం ఉంటుందనీ తెలిపారు.రెవిన్యూ సమస్యలు 167, ఎలక్ట్రికల్ 9, ఇరిగేషన్ 1, హౌసింగ్ 9, పంచాయతీ రాజ్ 8, ఆర్డబ్ల్యూఎస్ 3, పెన్షన్స్ 16 మరియు వ్యవసాయ సంబంధిత ఇతరితర 250 కి పైగా అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించి సమస్యని త్వరగా పరిష్కరించేటట్టు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, కొత్తవలస మండల పార్టీ అధ్యక్షులు మరియు %ూాజూ% చైర్మన్ కోళ్ల వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ వబ్బిన సత్యనారాయణ, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, చింతలపాలెం సర్పంచ్ మాకేన సీతారాం పాత్రుడు, స్టేట్ అయ్యరక కన్వీనర్ బంగారు రమేష్, కొత్తవలస మండల పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి విరోతు శివాజీ, విశాఖపట్నం పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను, పార్లమెంట్ కార్యనిర్వాహక నక్కరాజు చిన్న రాము, కొత్తవలస గ్రామ పార్టీ అధ్యక్షులు కోరుపోలు అప్పారావు, యూనిట్ ఇన్చార్జి గొంప దుర్గా ఉమేష్, వార్డు మెంబర్ కర్రీ సూర్య నూకరాజు, యూనిట్ ఇంచార్జ్ మిడతాన కాశి, కోరుబిల్లి ఆనంద్, %ూవీజ% డైరెక్టర్ మల్లివలస శ్రీను,శ్రీనమ్మ, జనసేన నాయకులు గోరపల్లి రవి, అన్నమరెడ్డి వెంకట రమణ, ముమ్మన సూరి బాబు, గోరపల్లి రమణ, రెవెన్యూ, మండల పరిషత్, పంచాయతీ రాజ్, అగ్రికల్చర్ మరియు వెలుగు డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

# డబ్ల్యూ హెచ్ ఆర్సీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలు






నందలూరు నవంబర్ 14,(ఎల్లో సింగం ప్రతినిధి)

బాలల దినోత్సవ వేడుకలు విశేష ఉత్సాహం, ఆనందంతో సాగాయి.వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డబ్ల్యూ హెచ్ ఆర్సీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలు మరియు జూనియర్ కాలేజ్ గర్ల్స్ అలాగే గొబ్బిళ్ళ అక్షర స్కూల్‌లలో ఈ వేడుకలను భవ్యంగా నిర్వహించారు.పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు మెడల్స్,మోమెంటోలు, సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. విద్యార్థినుల ప్రతిభను అభినందించిన అతిథుల ప్రసంగాలు పిల్లల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన డబ్ల్యూ హెచ్ ఆర్సీ ఆంధ్ర రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ ప్రతి బాలిక స్వప్నం నిజం కావాలి.విద్యతో పాటు స్ఫూర్తి,ప్రోత్సాహం, సమాన హక్కులు కల్పించడం ప్రతి సమాజం యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే డబ్ల్యూ హెచ్ ఆర్సీ నిర్వహిస్తున్న మానవహక్కుల అవగాహన కార్యక్రమాలు, బాలిక విద్యాభివృద్ధి,భద్రత పై సంస్థ తీసుకుంటున్న చర్యలను వివరించారు.డబ్ల్యూ హెచ్ ఆర్సీ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ ఇద్దరి స్కూల్‌లలో విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల చదువులో గడిపే ప్రతి నిమిషం,దేశ భవిష్యత్తుకే పెట్టుబడి అని.వారి హక్కులను రక్షించటం మనందరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డబ్ల్యూ హెచ్ ఆర్సీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జుల్ఫికర్, రాయలసీమ జోన్ ఎడ్యుకేషన్ సెల్ ప్రెసిడెంట్ వరప్రసాద్, స్టేట్ సెక్రటరీ రవితేజ పాల్గొని విద్యార్థినులను అభినందించారు.ఇరు స్కూలు ప్రిన్సిపాలు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినుల సమన్వయంతో కార్యక్రమాలు ఆనందభరితంగా పాల్గునారు.పిల్లలే రేపటి భారత నిర్మాతలు.వారి కలలకు రెక్కలు ఇవ్వడం,హక్కులకు రక్షణ కల్పించడం డబ్ల్యూ హెచ్ ఆర్సీ ప్రధాన ధ్యేయమని నిర్వాహకులు తెలిపారు.

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



కుప్పం నవంబర్14(ఎల్లోసింగం)

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కుప్పం గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. విద్యాబాండాగారమైన గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకుని విజ్ఞానం పొందాలని సూచించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకత విద్యార్థులకు, ప్రజలకు అందుబాటులో ఆధునిక గ్రంథాలయం నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగింది. అనువైన స్థలంలో నూతన గ్రంథాలయ భవనం నిర్మించి. ప్రజలకు అందుబాటులో ఆదర్శ గ్రంథాలయం తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ,మరియు మున్సిపాలిటీ ఛైర్మెన్ సెల్వరాజ్ ,గుడుపల్లి మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం ,మరియు మున్సిపల్ కౌన్సిలర్ జిమ్ దాము ,తెలుగుదేశంపార్టీ ముఖ్యనాయ కులు, మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.